# అగ్రనేత

తెలుగు దిన పత్రిక

TELTEL/2015/66279

రంగారెడ్డి | సంపుటి: 09 సంచిక :07 | ఎడిటర్ : ఉప్పుగల్ల సంతోష్ కుమార్ | తేది: బుధవారం 21-02-2024 | పేజీలు:4 వెల: 2.00


## విద్యారంగాన్ని భ్రష్టు పట్టిస్తున్నారు: పిడిఎస్‌యూ

రాజమహేంద్రవరం,ఫిబ్రవరి20: రాష్ట్రంలో జగన్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత యూనివర్శిటీలను భ్రష్టుపట్టించారని పీడీఎస్‌యూ రాష్ట్ర అధ్యక్షుడు యు.గనిరాజు అన్నారు. కొంతమంది వైస్‌ఛాన్స్‌లర్లు వైసీపీ ఏజెంట్లుగా పనిచేస్తున్నారని ఆరోపించారు. విద్యకు పెద్దపీట వేస్తున్నామని చెప్పి భ్రష్టు పట్టిస్తున్నారని అన్నారు. కేంద్రంలోని మోదీ ప్రభుత్వం నూతన జాతీయ విద్యావిధానం పేరుతో విదేశీ యూనివర్శిటీలకు రెడ్‌కార్పెట్ పరుస్తూ దేశంలోని ప్రభుత్వ యూనివర్శిటీలను ధ్వంసం చేసే ఆలోచన చేస్తోందని పీడీఎస్‌యూ రాష్ట్ర అధ్యక్షుడు యు.గనిరాజు అన్నారు. ఉన్నత విద్యారంగాన్ని విదేశీ కార్పొరేట్ శక్తులకు కట్టబెట్టడాన్ని తీవ్రంగా వ్యతిరేకిస్తున్నామని అన్నారు.మోదీ ప్రభుత్వం మాటల్లో స్వదేశీ విధానమని చెప్పుకుంటూ ఆచరణలో విదేశీ కార్పొరేట్ శక్తులకు ఊడిగం చేస్తోందని విమర్శించారు. నూతన జాతీయ విద్యావిధానం-2020 పేరుతో విద్యారంగాన్ని కాషాయీకరణ చేయడంతోపాటు విద్యను విదేశీ కార్పొరేట్‌శక్తులకు అప్పగిస్తున్నారని, దీన్ని తాము తీవ్రంగా వ్యతిరేకిస్తున్నామని అన్నారు.

# పరువు నష్టం కేసులో రాహుల్‌కు ఊరట



లక్నో,ఫిబ్రవరి20: కేంద్ర హోంమంత్రి అమిత్ షాపై చేసిన వ్యాఖ్యలకు సంబంధించిన పరువు నష్టం కేసులో కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీకి ఊరట లభించింది. ఆరేళ్ల క్రితం నాటి ఈ కేసులో ఉత్తరప్రదేశ్‌లోని సుల్తాన్‌పూర్ జిల్లా కోర్టు తాజాగా బెయిల్ మంజూరు చేసింది. భారత్ జోడో న్యాయ యాత్రలో భాగంగా యూపీలోనే ఉన్న రాహుల్ కేసు విచారణ నిమిత్తం మంగళవారం కోర్టు ఎదుట హాజరయ్యారు. 2018 మే నెలలో కర్ణాటక అసెంబ్లీ ఎన్నికల ప్రచారానికి వెళ్లిన రాహుల్.. కేంద్రమంత్రి అమిత్ షాపై అనుచిత వ్యాఖ్యలు చేశారు. నాడు బెంగళూరులో మీడియా సమావేశంలో మాట్లాడుతూ.. రాజకీయాల్లో స్వచ్ఛంగా, నిజాయతీగా ఉంటామని చెప్పే భాజపా. ఓ హత్య కేసులో నిందితుడిని పార్టీ అధ్యక్షుడిగా ఎన్నుకుందని ఆరోపించారు. ఆ సమయంలో అమిత్ షా.. భాజపా జాతీయాధ్యక్షుడిగా ఉన్నారు. ఈ వ్యాఖ్యలు అప్పట్లో తీవ్ర దుమారం రేపాయి. ఈ క్రమంలోనే యూపీకి చెందిన భాజపా నేత విజయ్ మిశ్రా అదే ఏడాది ఆగస్టులో రాహుల్‌పై ప్రత్యేక ఎంపీ-ఎమ్మెల్యే కోర్టులో ఫిర్యాదు చేశారు. దీనిపై గతంలో పలుమార్లు న్యాయస్థానం ఆయనకు సమన్లు జారీ చేయగా రాహుల్ స్పందించలేదు. తాజాగా విచారణకు హాజరవ్వగా.. కోర్టు బెయిల్ మంజూరు చేసింది. కర్ణాటక ఎన్నికల సందర్భంగా బెంగళూరులో హోంమంత్రి అమిత్ షాపై రాహుల్ గాంధీ చేసిన ఆరోపణలు చేశారు. ఈ క్రమంలో విజయ్ మిశ్రా అనే వ్యక్తి సుల్తాన్‌పూర్ కోర్టులో పరువు నష్టం దావా వేశారు. ఈ కేసులో సుల్తాన్ పూర్ లోని జిల్లా సివిల్ కోర్టు రాహుల్ గాంధీకి సమన్లు జారీ చేసింది. మంగళవారం ఈకేసు విచారణకు రాహుల్ గాంధీ కోర్టుకు హాజరయ్యారు. అనంతరం భారత్ జోడ్ న్యాయ్ యాత్రలో పాల్గొనేందుకు అమేథికి వెళ్లారు రాహుల్ గాంధీ. భారత్ జోడో న్యాయ్ యాత్ర మంగళవారంలో 38 వా రోజుకు చేరుకుంది. అమేధీ జిల్లాలో పురంత్ గంజ్ లతిరిగి ప్రారంభం అవుతుంది. ఈ యాత్ర రాయ్ మంగళవారం రాయ్ బరేలీ, లక్నో మీదుగా సాగనుంది. ఫిబ్రవరి 24 న కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి ప్రియాంక గాంధీ వాద్రా ఉత్తరప్రదేశ్ లోని మొరదాబాద్ నుంచి ఈ యాత్రలో చేరనున్నారు. 2024 ఏప్రిల్ మే లో లోక్ సభ ఎన్నికలు జరగాల్సి ఉండగా.. గెలుపు లక్ష్యంగా కాంగ్రెస్ పార్టీ భారత్ జోడో న్యాయ్ యాత్రను చేపట్టింది. ఉత్తరప్రదేశ్ లోని అమేథీ ఒకప్పుడు కాంగ్రెస్ కు కంచుకోట. 2019 ఎన్నికల్లో రాహుల్ గాంధీ దాదాపు 55 వేల ఓట్ల తేడాతో బీజేపీ అభ్యర్థి స్మృతి ఇరానీ చేతిలో ఓడిపోయారు. కాంగ్రెస్ కంచుకోట అమేథీని తిరిగి వశం చేసుకోవాలని కాంగ్రెస్ ప్రయత్నిస్తోంది. అంతేకాదు భారత్ జోడో న్యాయ్ యాత్ర ద్వారా పార్టీలో వచ్చే లోక్ సభ ఎన్నికల వరకు బలోపేతం చేసేందుకు కృషి చేస్తోంది.

# మేడారం జాతరకు ప్రత్యేక బస్సులు



హైదరాబాద్,ఫిబ్రవరి20: మేడారం మహా జాతరకు తరలివచ్చే భక్తుల సౌకర్యార్థం 6 వేల ప్రత్యేక బస్సులను నడుపుతున్నట్లు టీఎస్‌ఆర్టీసీ ఎండీ వీసీ సజ్జనార్ తెలిపారు. రాష్ట్రంలోని అన్ని జిల్లాల నుంచి ఇప్పటికే బస్సులు అక్కడికి వెళ్లినట్లు చెప్పారు. రద్దీ అధికంగా ఉండే ఉమ్మడి వరంగల్, ఖమ్మం, కరీంనగర్, ఆదిలాబాద్ జిల్లాల్లో 51 క్యాంపులు ఏర్పాటు చేసి అక్కడి నుంచి బస్సులు నడుపుతున్నట్లు వివరించారు. ఈ మేరకు ఆయన ఎక్స్‌లో పోస్ట్ చేశారు. మహాలక్ష్మి పథకం అమలు నేపథ్యంలో రాష్ట్ర ప్రభుత్వం, రవాణశాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ఆదేశాల మేరకు భక్తులకు అసౌకర్యం కలగకుండా యాజమాన్యం అన్ని చర్యలు తీసుకుంటోంది. క్షేమంగా గమ్యస్థానాలకు చేర్చేందుకు ఇంత పెద్ద మొత్తంలో మేడారం జాతరకు బస్సులను తిప్పుతున్నందున రెగ్యులర్ సర్వీసులను తగ్గించాం. దీంతో సాధారణ ప్రయాణికులకు కొంత అసౌకర్యం కలిగే అవకాశముంది. ఈ సమయంలో భక్తులకు, ఆర్టీసీ సిబ్బందికి సహకరించాలి. మేడారం జాతర పూర్తయ్యే వరకు తగిన ఏర్పాట్లు చేసుకోవాలని కోరుతున్నా. తెలంగాణకే తలమానికమైన ఈ పండుగను విజయవంతం చేసేందుకు ప్రజలంతా సహకరించాలని సజ్జనార్ విజ్ఞప్తి చేశారు.

# లోక్‌సభ ఎన్నికలపై ఈసీ కసరత్తు పూర్తి..



న్యూఢిల్లీ,లోక్‌సభ ఎన్నికలకు (లోక్‌సభ ఎన్నికలు) సమయం దగ్గరపడుతుండటంతో కేంద్ర ఎన్నికల సంఘం (భారత ఎన్నికల సంఘం) సమాయత్తమైంది. ఈ మేరకు ఎన్నికల నిర్వహణపై ఇప్పటికే కసరత్తు పూర్తి చేసినట్లుగా ఉంది. వచ్చే నెల ఈసీ సార్వత్రిక ఎన్నికల నగారా మోగించే అవకాశం ఉందని విశ్వసనీయ వర్గాల సమాచారం. మార్చి 9వ తేదీ తర్వాత లోక్‌సభ ఎన్నికల తేదీలను ఈసీ ప్రకటించే అవకాశం లేదని జాతీయ మీడియాలో వరుస కథనాలు వస్తున్నాయి.కాగా, పార్లమెంట్ ఎన్నికలతో పాటు పలు రాష్ట్రాల అసెంబ్లీని కూడా నిర్వహించేందుకు ఈసీ ఎన్నికల ఏర్పాట్లు ఉన్నాయి. లోక్‌సభ ఎన్నికలతోపాటు ఆంధ్రప్రదేశ్, ఒడిశా, అరుణాచల్ ప్రదేశ్, సిక్కిం అసెంబ్లీలకు ఈ ఏడాది మేలోగా ఎన్నికలు జరగాల్సి ఉంది. ఇందులో భాగంగానే ఈసీ బృందం గత కొన్ని రోజులుగా వివిధ రాష్ట్రాల్లో పర్యటిస్తోంది. రాజకీయ పార్టీలు, స్థానిక అధికారులతో సమావేశాలు నిర్వహించిన అధికారులు షెడ్యూల్‌ను కూడా సిద్ధం చేశారు.వీటితోపాటు జమ్మూకశ్మీర్ అసెంబ్లీ ఎన్నికలను (అసెంబ్లీ ఎన్నికలు ) కూడా నిర్వహించాలని ఈసీ భావిస్తోంది. ఈ నేపథ్యంలో కేంద్ర ప్రభుత్వ అధికారులతో మార్చి 8, 9 తేదీల్లో ఈసీ బృంద భేటీ కాబోతోంది. ఎన్నికల సంసిద్ధతను పరిశీలించేందుకు మార్చి 12, 13 తేదీల్లో జమ్మకశ్మీర్‌లో అత్యధిక సమాచారం. లోక్‌సభతో పాటే అసెంబ్లీ ఎన్నికలను నిర్వహించే అవకాశాలపై ఒక అంచనాకు రాకుండా ఉన్నాయి.గతంలోనే ఈ సారి కూడా ఏప్రిల్ %-- % మే నెలల్లోనే సార్వత్రిక ఎన్నికలు నిర్వహించేలా ఈసీ ఏర్పాట్లు చేస్తోంది. గత లోక్‌సభ ఎన్నికలకు 2019 మార్చి 10న షెడ్యూల్ ప్రకటన. ఏప్రిల్ 11 నుంచి మే 19వ తేదీ వరకూ ఏడు దశల్లో పోలింగ్ జరిగింది. మే 23న ఓట్ల లెక్కింపు చేపట్టి ఫలితాలు.

# బిజెపి విజయ సంకల్ప యాత్రలు ప్రారంభం...



మక్తల్, ఫిబ్రవరి20: పార్లమెంట్ ఎన్నికల్లో బీజేపీ ఏ రాజకీయ పార్టీతో పొత్తు ఉండదని కేంద్రమంత్రి, తెలంగాణ బీజేపీ అధ్యక్షుడు కిషన్ రెడ్డి స్పష్టం చేశారు. 17 పార్లమెంట్ స్థానాల్లో బీజేపీ అభ్యర్థులు పోటీ చేస్తారని ప్రకటించారు. నారాయణపేటలో బీజేపీ విజయ సంకల్ప ప్రజాయాత్రతో ఎన్నికల ప్రచారాన్ని కిషన్ రెడ్డి శ్రీకారం చుట్టారు.. .ఈ సందర్భంగా ఆయన శంఖరావం పూరించారు. కృష్ణవేణి విగ్రహం తోపాటు అక్కడ గోమాతకు పూజలు నిర్వహించారు.అనంతరం మాట్లాడుతూ.. తెలంగాణలోని అన్ని ప్రాంతాల్లో ఎన్నికల ప్రచారం చేసేందుకు ఒకేసారి ఐదు యాత్రలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. అగ్రనేతలు అన్ని నియోజకవర్గాల్లో పర్యటించేందుకు వీలుగా ఒకేసారి ఐదు ప్రాంతాల్లో యాత్రలు చేపట్టామన్నారు. తెలంగాణలో తెలంగాణ బీజేపీకి స్పష్టమైన ప్రజా మద్దతు ఉందని, తాము ఒంటరిగానే గెలుస్తామని కిషన్ రెడ్డి విశ్వాసం వ్యక్తం చేశారు.బీఆర్ఎస్-బీజేపీ పొత్తు అంటే ఎవరైనా దాన్ని తిప్పికొట్టాలనుకుంటున్నారు. లోక్‌సభ ఎన్నికల్లో బీఆర్ఎస్‌తో పొత్తు ఉండదని, బీజేపీ ఒంటరిగానే పోటీ చేస్తుందని కిషన్‌రెడ్డి తేల్చిచెప్పారు. తెలంగాణలో 17 ఎంపీ స్థానాలకు పోటీ చేసి మెజారిటీ స్థానాలు కైవసం చేసుకోవడమే ధ్యేయంగా ముందుకు సాగుతున్న బీజేపీకి.. మునిగిపోతున్న బీఆర్ ఎస్ తో కలవబోదని స్పష్టం చేశారు. గతంలో కూడా బీజేపీతో పొత్తు పెట్టుకోలేదని గుర్తు చేశారు. కొందరు అక్రమార్కులు కుట్రపూరితంగా ఈ ప్రచారం చేస్తున్నారని, బుద్ధి లేని వ్యక్తులు చేస్తున్న ప్రచారాన్ని ప్రజలు నమ్మవద్దని కోరారు. నేటి నుంచి రాష్ట్రంలోని 17 ఎంపీ స్థానాల్లో మొత్తం 5,500 కిలోమీటర్ల మేర పార్టీ ఆధ్వర్యంలో 'విజయ సంకల్ప యాత్ర' చేపట్టనున్నట్లు వివరించారు.బీజేపీ శ్రేణులను ప్రజలు ఆశీర్వదించాలని, బహిరంగ సభలు ఉండవని, రోడ్ షోలతో ప్రజల్లోకి వెళ్తామన్నారు. పార్టీ పార్లమెంటరీ బోర్డు తొలి సమావేశంలోనే తెలంగాణ ఎంపీ అభ్యర్థులను ప్రకటించే అవకాశాలున్నాయని కిషన్ రెడ్డి అభిప్రాయపడ్డారు. పార్లమెంట్ ఎన్నికల నోటిఫికేషన్ రాగానే ఈ యాత్రలు పూర్తి చేస్తామని కిషన్ రెడ్డి తెలిపారు. 20వ తేదీ నుంచి నాలుగు యాత్రలు సమాంతరంగా ప్రారంభమవుతాయని, అయితే మేడారం జాతర కారణంగా వరంగల్ యాత్ర కొన్ని రోజులు ఆలస్యంగా ప్రారంభమవుతుందని తెలిపారు. యాత్రలో భాగంగా%ౌ% రైతులు, చేతివృత్తిదారులు, నిరుద్యోగులు, పొదుపు సంఘాల మహిళలు, అన్ని వర్గాల ప్రజలను కలుస్తామన్నారు.ఈ కార్యక్రమంలో బిజెపి జాతీయ ఉపాధ్యక్షురాలు మాజీ మంత్రి డీకే. అరుణ ,మాజీ ఎంపీ ఏపీ. జితేందర్ రెడ్డి ,బిజెపి రాష్ట్ర నాయకులు నాగురావు నామాజీ, బంగారు శృతి, కొండయ్య ,మాదిరెడ్డి జలంధర్ రెడ్డి ,కొత్తకాపు రతంగపాండు రెడ్డి,జిల్లా నాయకులు పగడాకుల శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

# మేడారంలో సందడేసందడి..భారీగా తరలివస్తున్న భక్తులు



మహబూబాబాద్,ములుగు,ఫిబ్రవరి20: సమ్మక్క, సారలమ్మ జాతర బుధవారం ప్రారంభం కానున్న నేపథ్యంలో.. వనదేవరుడు, సమ్మక్క భర్త పగిడిద్దరాజును, ఆయన తనయుడు జంపన్నను మంగళవారం మేడారం తీసుకెళ్లేందుకు పూజారులు ఏర్పాట్లు చేశారు. గిరిజన సంప్రదాయాలు, శివసత్తుల పూనకాల మధ్య మహబూబాబాద్ జిల్లా గంగారం మండలం పూనుగొండ్లలోని దేవాలయం నుంచి పగిడిద్దరాజును, ములుగు జిల్లా కన్నెపల్లి నుంచి జంపన్నను మేడారం తీసుకెళ్లనున్నారు. బుధవారం నాడు కన్నెపల్లి నుంచి సారలమ్మను గద్దె పైకి తీసుకురానున్న నేపథ్యంలో... అమ్మవార్లను దర్శించుకునేందుకు భక్తులు పోటెత్తారు. అమ్మవార్లకు తులాభరంతో బంగారం సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు. అదే విధంగా వడిబియ్యం, చీర, సారెతో పూజలు చేశారు.భక్తులు పూనకాలతో పరవశిస్తు అమ్మవార్ల దీవెనల కోసం గద్దెల వద్దకు చేరుకుంటున్నారు మేడారం జనసందోహంతో ఆధ్యాత్మిక భక్తి భావనతో పులకించి పోతోంది. మహబూబాబాద్ జిల్లాలోని గంగారం మండలం పూనుగొండ్లలో పగిడిద్దరాజు గుడిలో మంగళవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. మధ్యాహ్నం పగిడిద్దరాజు మేడారం బయలుదేరారు. పగిడిద్దరాజును తీసుకుని కోయ పూజారులు అటవీ మార్గంలో కాలినడకన మేడారంకు బయలుదేరి వెళ్లనున్నారు. రాత్రికి పగిడిద్దరాజు మేడారంకు రానున్నారు. తెలంగాణ కుంభమేళాగా పేరుగాంచిన సమ్మక్క - సారలమ్మ మేడారం జాతర ఈనెల 21 నుంచి నాలుగు రోజుల పాటు ఘనంగా జరుగనుంది. ములుగు జిల్లా తాడ్వాయి మండలం మేడారంలో రెండేళ్లకోసారి జరుగుతుంది. జాతరకు ఒకరోజు ముందే పగిడిద్దరాజును మేడారంకు తీసుకువస్తారు. అనంతరం సారలమ్మ, గోవిందరాజును గ్దదెకు తీసుకువస్తారు. ఫిబ్రవరి 22న సమ్మక్క దేవతను గద్దెకు తీసుకువస్తారు. ఫిబ్రవరి 23న భక్తులు మొక్కులు తీర్చుకుంటారు. ఫిబ్రవరి 24న దేవతల వనప్రవేశం ఉండగా... ఫిబ్రవరి 28వ జాతర పూజలు ముగింపు కార్యక్రమాలు ఉంటాయి.మంగళవారం ఉదయం పూనుగొండ్ల సమీపంలోని దేవుడి గుట్ట నుంచి పగిడిద్దరాజును తీసుకొచ్చి దేవాలయంలో ప్రతిష్ఠిస్తారు. శాంతి పూజా కార్యక్రమాల అనంతరం పెన్క వంశీయులు పడగ రూపంలో పగిడిద్దరాజును పెళ్లికొడుకుగా సిద్ధం చేసారు. ఆ పడగ రూపాన్ని గ్రామంలో ఊరేగించిన అనంతరం పూనుగొండ్ల అడవుల నుంచి మేడారానికి కాలినడకన తీసుకెళ్లే కార్యక్రమం మొదలు పెట్టారు. పూజారి జగ్గారావుతోపాటు మరో పదిమంది పూజారులు, పలువురు భక్తులు పగడిద్దరాజు వెంట బయలు దేరుతారు. మధ్యలో గోవిందరావుపేట మండలం కర్లపల్లి లక్ష్మీపురం లోని పెన్క వంశీయుల వద్ద మంగళవారం రాత్రి విడిది కల్పిస్తారు. బుధవారం ఉదయాన్నే బయలుదేరి రాత్రి సారలమ్మ చేరుకునే సమయానికి పగిడిద్దరాజును మేడారం గద్దెకు చేరుస్తామని ప్రధాన పూజారులు చెప్పారు. సమ్మక్క తనయుడు, సారలమ్మ సోదరుడైన జంపన్నను కన్నెపల్లి నుంచి పోలెబోయిన వంశస్థులు మేడారం తీసుకు రానున్నారు. పూజారి పోలెబోయిన సత్యం ఆయన కుటుంబ సభ్యులు, గ్రామస్థులు మంగళవారం సాయంత్రం 5 గంటలకు కన్నెపల్లి నుంచి బయలుదేరి రాత్రి 7 గంటలకు మేడారానికి చేరుకుంటారు. ఆ వెంటనే లక్షల మంది భక్తుల మధ్య జంపన్నను గద్దెపై ప్రతిష్ఠిస్తారు. మహాజాతరకు తెలంగాణ నుంచే కాకుండా ఏపీ, మహారాష్ట్ర, ఛత్తీస్‌గఢ్ తదితర రాష్ట్రాలనుంచి లక్షలాదిగా వచ్చే భక్తులతో మేడారం కుంభమేలాను తలపిస్తుంది. నాలుగు రోజులపాటు గిరిజన సంప్రదాయాల ప్రకారం దీనిని నిర్వహిస్తారు. ఈనెల 21న కన్నెపల్లి నుంచి సారలమ్మను, ఏటూరునాగారం మండలం కొండాయి నుంచి గోవిందరాజులను పూజారులు తీసుకొచ్చి గ్దదెలపై ప్రతిష్ఠిస్తారు. దీంతో తొలిరోజు ఘట్టం పూర్తవుతుంది. 22న కీలక ఘట్టమైన సమ్మక్కను చిలుకలగుట్ట మీద నుంచి తీసుకొచ్చి గ్దదెపై ప్రతిష్ఠిస్తారు. కుంకుమ భరిణె రూపంలో ఉన్న సమ్మక్క ఆగమనాన్ని చూసి భక్తులు పులకించిపోతారు. పోలీసులు, జిల్లా అధికారుల సమక్షంలో గాల్లోకి కాల్పులు జరిపి ఘన స్వాగతం పలుకుతారు. 23న సమ్మక్క, సారలమ్మ, పగిడిద్దరాజు, గోవిందరాజు, జంపన్న గ్దదెలపై కొలువై భక్తులకు దర్శనమిస్తారు. 24న దేవతల వనప్రవేశం ఉంటుంది.

## కరీంనగర్‌లో భారీ అగ్ని ప్రమాదం

కరీంనగర్,ఫిబ్రవరి20: కరీంనగర్‌లో భారీ అగ్ని ప్రమాదం జరిగింది. జగిత్యాల రహదారిలోని సుభాష్‌నగర్‌లో వివిధ ప్రాంతాల నుంచి వలస వచ్చిన కార్మికులు పూరిళ్లు వేసుకుని నివాసముంటున్నారు. ఈ ప్రాంతంలో మంగళవారం ఉదయం పెద్ద ఎత్తున మంటలు చెలరేగాయి. ఈ ఘటనలో 5 గ్యాస్ సిలిండర్లు పేలాయి. మంటలు ఇతర ప్రాంతాలకు వ్యాపిస్తుండటంతో స్థానికులు భయభ్రాంతులకు గురయ్యారు. అగ్ని మాపక సిబ్బంది మంటలను ఆర్పేందుకు తీవ్రంగా యత్నిస్తున్నారు. పూరిళ్లలోని కార్మిక కుటుంబాలు మేడారం జాతరకు వెళ్లడంతో ప్రాణనష్టం తప్పింది. ప్రమాదానికి గల కారణాలు తెలియాల్సి ఉంది. అయితే సుభాష్ నగర్‌లో ఉన్న ఓ ఇంట్లో ఒక్కసారిగా మంటలు చేలరేగా యి. క్రమంగా పక్కన ఉన్న పూరిళ్లకు వ్యాపించడంతో ఐదు వంట గ్యాస్ సిలి ండర్లు పేలిపోయాయి. దీంతో పెద్ద ఎత్తున మంటలు ఎగసిపడిపడుతు న్నాయి. పరిసర ప్రాంతాలకు మంటలు వ్యాపించాయి. సమాచారం అందుకున్న అగ్నిమా పక సిబ్బంది ఘటనా స్థలానికి చేరుకుని మంటలను అదుపు చేయడానికి ప్రయత్నించారు.

# ప్రతి కుటుంబం ఆస్తి చదువే..




అమరావతి,తల్లి చదివితే, పిల్లలూ చదువు బాట పడుతారు, కుటుంబం భవిష్యత్తు తలరాత మారాలంటే మంచి చదువులే కుటుంబానికి ఆస్తిగా మారుతాయని, అందుకే వైఎస్సార్ కళ్యాణమస్తు, వైఎస్సార్ షాదీ తోఫా పథకాల్లో వధువరూలకు కనీస విద్యార్హత నిబంధన విధించామని ఏపీ సీఎం జగన్ మోహన్ రెడ్డి అన్నారు. తాడేపల్లి సీఎంవో కార్యాలయంలో మంగళవారం ముఖ్యమంత్రి వైఎస్ జగన్ బటన్ నొక్కి ఈ నిధులను విడుదల చేశారు.ఈ సీఎం వైఎస్ జగన్ మాట్లాడుతూ, చంద్రబాబు హయాంలో నామమాత్రంగా ఉన్న పథకాన్ని తాము బాగు చేశామని, దాదాపు 10,132 మంది జంటలకు, పిల్లలకు ఈరోజు మంచి జరుగుతుందని, వైయస్సార్ కల్యాణమస్తు, వైయస్సార్ షాదీ తోఫా కార్యక్రమం ప్రతి పేదవాడికీ పిల్లలను చదివించే విషయంలో ప్రోత్సహిస్తూ కచ్చితంగా పదో తరగతి సర్టిఫికెట్ ఇద్దరికీ ఉండాలని నిబంధన విధించామని, ఈ పథకంలో కనీస అర్హత కచ్చితంగా తమ పిల్లల చదువును ప్రోత్సాహిస్తుందన్నారు.18 ఏళ్లకు ముందే పెళ్లి జరిగితే ఈ స్కీమ్ కు అనర్హులు కాబట్టి, ఇంటర్ మీడియట్ కోసం కాలేజీకి పంపితే అమ్మ ఒడి అనే పథకం ప్రభుత్వం ఇస్తుంది కాబట్టి ప్రతి సంవత్సరం మంచి జరుగుతుందని, అందుకే కచ్చితంగా ఆ ఇంటర్మీడియట్ చదివించే కార్యక్రమం దిశగా తల్లిదండ్రులు అడుగులు వేస్తారని, ఇంటర్ తర్వాత పూర్తి ఫీజు రీయింబర్సుమెంట్ ఇచ్చే విద్యాదీవెన ఉంది. అదేమాదిరిగా వసతి దీవెన కూడా బోర్డింగ్, లాడ్జింగ్ ఖర్చుల కోసం ఒక్కొక్కరికి రూ.20 వేల దాకా విద్యా సంవత్సరంలో ప్రతి ఏప్రిల్ లో ఇస్తున్నాం. ఈ రెండు స్కీములు ఎలాగూ ఉన్నాయి కాబట్టి చదువులను ప్రోత్సహిస్తూ ప్రతి పాపా, ప్రతి పిల్లాడూ గ్రాడ్యుయేట్స్ అయ్యేలా అడుగులు వేయించగలుగుతున్నామని సీఎం జగన్ వివరించారు.గతంలో 40 వేలకు పరిమితమైన ఎస్సీలకు రూ.లక్షల వరకూ తీసుకుపోయాం. కులాంతర వివాహానికి రూ.1.20 లక్షల వరకు, ఎస్టీలకు రూ.50 వేల నుంచి రూ.లక్షల వరకూ, కులాంతర వివాహం అయితే రూ.1.20 లక్షల వరకూ తీసుకుపోయామని, . గతంలో బీసీలకు కేవలం రూ.35 వేలు మాత్రమే ఇస్తుంటే దాన్ని రూ.50 వేల వరకు, కులాంతర వివాహానికి రూ.75 వేల వరకూ తీసుకు వెళ్లామని సీఎం జగన్ వివరించారు. గత ప్రభుత్వం 17,790 జంటలకు నామ్ కే వాస్తే రీతిలో ఇచ్చి%ౌ% రూ.70 కోట్ల మేరకు ఎగనామం పెట్టిందని, గత ఐదేళ్లుగా 56,196 జంటలకు రూ.427 కోట్లు అందించామని, ప్రస్తుతం 10,132 జంటలకు రూ.78 కోట్లు విడుదల చేసినట్టు సీఎం జగన్ తెలిపారు.

## నాలుగురోజులు సెలవులు

ములుగు, మేడారం మహా జాతర మరికొన్ని గంటల్లో ప్రారంభం కానుంది. ప్రతి రెండేండ్లకోసారి జరిగే ఈ గిరిజన పండుగకు సుమారు రెండు కోట్ల మంది తరలి రానున్నారు. వనదేవతల ను దర్శించుకుని మొక్కులు చెల్లించుకోనున్నారు. దీంతో ములుగు జిల్లాలో జాతర జరుగనున్న నాలుగు రోజుల పాటు ప్రభుత్వం సెలవులు ప్రకటించింది. ఈ నెల 21, 22, 23, 24 తేదీల్లో ప్రభుత్వ, ప్రైవేటు స్కూళ్లు, కార్యాలయాలు పనిచేయవని తెలిపింది.

# సార్ మమ్మల్ని ఆదుకోండి..

హైదరాబాద్,2008లో నాటి రాష్ట్ర ప్రభుత్వం డిసెంబర్ 6వ తేదీన 35 వేల పోస్టులతో మెగా డీఎస్సీని ప్రకటించింది. ఎస్జీటీ పోస్టులను కామన్ మెరిట్ ప్రకారం భర్తీ చేస్తామని, బీఈడీ, డీఈడీ అభ్యర్థులు అర్హులని చెప్పింది. సుమారు 50 రోజుల తర్వాత ఎస్జీటీ పోస్టుల్లో 30 శాతం డీఈడీ అభ్యర్థులకు కేటాయిస్తూ 2009 జనవరి 29వ తేదీన జీవో నంబర్ 28ను తీసుకొచ్చింది. బీఈడీ అభ్యర్థులు కోర్టుకు వెళ్లగా కామన్ మెరిట్ ప్రకారం భర్తీ చేయాలని కోర్టు తీర్పు ఇచ్చింది. ప్రభుత్వం నియమించిన కేబినెట్ సబ్ కమిటీ కూడా కామన్ మెరిట్ ప్రకారం భర్తీ చేయాలని సూచించింది. దీంతో నోటిఫికేషన్ ప్రకారమే ఉద్యోగాలను భర్తీ చేయాలని ప్రభుత్వం 2010 జూన్ 21న.. జీవో 27ను విడుదల చేసింది. దీని ప్రకారం అధికారులు నియామక కౌన్సిలింగ్ ప్రక్రియను ప్రారంభించారు. జిల్లాల వారీగా కామన్ మెరిట్ ప్రకారం ఎంపికైన అభ్యర్థుల జాబితాను అధికారులు ప్రకటించారు. 2009 జూన్ 27వ తేదీన కౌన్సిలింగ్ ప్రక్రియ కూడా మొదలైంది. డీఈడీ అభ్యర్థులు పరిపాలన ట్రిబ్యునల్‌ను ఆశ్రయించగా.. జూన్ 28న కౌన్సిలింగ్‌పై స్టే విధించింది. జీవో 28 ప్రకారం 30 శాతం కోటా కల్పిస్తూ కౌన్సిలింగ్ నిర్వహించాలని ట్రిబ్యునల్ ఆదేశించింది. దీంతో అధికారులు కౌన్సిలింగ్ నిలిపివేశారు. ఆ తర్వాత 30 శాతం రిజర్వేషన్ కల్పిస్తూ కొత్త మెరిట్ లిస్టు విడుదల చేసి 2010లో ఉద్యోగాలు ఇచ్చారు. దీంతో మంచి మార్కులు సాధించినా ఉద్యోగం రాక ఉమ్మడి రాష్ట్రంలో దాదాపు 3500 మంది బీఈడీ అభ్యర్థుల కలలు కుప్పకూలిపోయాయి. ఇందులో తెలంగాణ అభ్యర్థులు 1200 మంది వరకు ఉన్నారు. అప్పటి నుంచి వారు తమకు న్యాయం చేయాలని ప్రభుత్వం చుట్టూ.. కోర్టుల చుట్టూ తిరుగుతూనే ఉన్నారు. ధర్నాలు, రాస్తా రోకోలు, నిరాహార దీక్షలు.. ఇలా అన్ని ప్రయత్నాలు చేశారు. 2013 జూలై 15న సుప్రీంకోర్టు బీఈడీ అభ్యర్థులకు అనుకూలంగా తీర్పు ఇచ్చింది. ఉద్యోగాలు ఇచ్చే అంశాన్ని పరిశీలించాలని సూచించింది. అయినా నాటి ప్రభుత్వం పట్టించుకోలేదు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడితే న్యాయం చేస్తామని చెప్పి ఇందిరా పార్కులో హామీ ఇచ్చిన టీఆర్ఎస్.. అధికారంలోకి వచ్చాక మాట మార్చింది. 2016 జనవరి 3వ తేదీన నాటి ముఖ్యమంత్రి కేసీఆర్ స్వయంగా బీఈడీ అభ్యర్థుల ప్రతినిధులను సచివాలయానికి పిలిపించుకున్నారు. వారికి జరిగిన అన్యాయాన్ని వారం రోజుల్లోగా సరిదిద్దాలని అధికారులను ఆదేశించారు. పని పూర్తయ్యే వరకు ఇక్కడే ఉండాలంటూ మంజీరా గెస్ట్ హౌస్‌లో సదుపాయం కల్పించాలని చెప్పారు. ప్రతినిధుల బృందం దాదాపు వారం రోజుల పాటు మంజీరా గెస్ట్ హౌస్‌లో ఉండి ఎదురు చూశారు. కానీ హామీ అమలు చేయలేదు. ఆ తర్వాత వరంగల్‌లో నిర్వహించిన బహిరంగ సభలో కూడా నష్టపోయిన బీఈడీ అభ్యర్థులకు ఉద్యోగాలు ఇస్తామని కేసీఆర్ హామీ ఇచ్చారు. 2017 ఫిబ్రవరి 8వ తేదీన రాష్ట్ర హైకోర్టులో జస్టిస్ సంజయ్ కుమార్ నేతృత్వంలోని బెంచ్, 27 సెప్టెంబర్ 2022న హైకోర్టు ధర్మాసనం బీఈడీ అభ్యర్థులకు అనుకూలంగా తీర్పునిచ్చాయి. పిటిషనర్లకు ఉద్యోగాలు ఇవ్వాలని ఆదేశించింది. అయినా కేసీఆర్ ప్రభుత్వం పట్టించుకోలేదు. తాజాగా ఈనెల 8వ తేదీన రాష్ట్ర హైకోర్టు డీఎస్సీ 2008 బాధితుల పట్ల సానుకూల నిర్ణయం తీసుకోవాలని గురువారం తెలంగాణ ప్రభుత్వానికి సూచించింది. ప్రస్తుతం ఖాళీల్లో వారిని భర్తీ చేయండి లేదా.. నష్టపోయిన బీఎడ్ అభ్యర్థులకు ఏపీలో మాదిరిగా కనీసం కాంట్రాక్ట్ పద్దతిలో అయినా ఉద్యోగాలు ఇవ్వండని ఆదేశించింది. ఏపీలో దాదాపు రెండున్నర సంవత్సరాల కింద డీఎస్సీ 2008 బాధితులకు కాంట్రాక్ట్ పద్ధతిలో ఉద్యోగాలు ఇచ్చారు. తాజా తీర్పు ప్రకారం మరో 50 మందికి పోస్టింగ్స్ ఇచ్చారు. దాదాపు 15 సంవత్సరాలుగా న్యాయం కోసం ఎదురు చూస్తున్నామని.. సీఎం రేవంత్ రెడ్డి నేతృత్వంలోని ప్రజా ప్రభుత్వమైనా తమకు న్యాయం చేయాలని అభ్యర్థులు కోరుతున్నారు.

# తెగని సీట్ల పంచాయితీ

జంగారెడ్డిగూడెం :ఏలూరు జిల్లా లో పోలవరం (ఎస్టీ),చింతలపూడి (ఎస్సీ) రిజర్వుడు స్థానాల్లో అభ్యర్థుల ఎంపికపై ప్రధాన ప్రతిపక్ష పార్టీ తెలుగుదేశం తమ నిర్ణయాన్ని రిజర్వు చేసింది. ఈ తీర్పును పసుపు సేన అధిష్టానం ఎప్పుడు వెల్లడిస్తుందో అర్థం కాని స్థితిలో టీడీపీ సీనియర్లలో ఆందోళన నెలకొందంటే అతిశయోక్తి కాదు.ఇది తమ విజయావకాశాలపై ప్రభావంచూపుతుందని తెలుగుతమ్ముళ్లు తెగ ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఈ నియోజకవర్గాలున్న ఏలూరు పార్లమెంట్ టికెట్ విషయం లోను స్పష్టత లేకపోవడం కూడాచర్చనీయాంశంగామారింది. ఎంపీ,ఎమ్మెల్యే అభ్యర్థుల ఎంపిక కూడా పూర్తి చేసిపరిచయ కార్యక్రమాలతో వైసీపీ వేగం పెంచింది.నోటిఫికేషన్నాటికి అభ్యర్థులు నియోజకవర్గంలో అందరికీతెలిసి ఉండాలనే వ్యూహందీనికి వెనుక కనిపిస్తోంది. కాగా టీడీపీ ,జనసేనతోపాటుకొత్తగా బీజేపీతోపొత్తులు సంగతి తేలక పోవడతో ఈ అనిశ్చితి వాతావరణానికి కారణంకావటంతో.. అధికార పార్టీకి ఇది కలసి వచ్చే అంశం అని సర్వత్ర భావిస్తున్నారు.

వైసీపీ దూకుడే దూకుడు !

ప్రతి పక్షాల నుంచి ఎన్ని ఆరోపణలు ఎదుర్కొంటున్నప్పటికీ అధికార వైసీపీ మాత్రం విడతల వారీగా అభ్యర్థులను ప్రకటిస్తూ దూసుకుపోతున్న నేపథ్యంలో కనీసం స్థాయిలో అభ్యర్థులను నిర్ణయించలేని గందరగోళం లో తెలుగుదేశం, జనసేన కొట్టు మిట్టాడటం చర్చకు అవకాశమిస్తోంది. బీజేపీతో కలసి వెళ్లాలని ఇరు పార్టీలు నిర్ణయించుకోవడం వల్లే ఈ జాప్యం అని అర్థం అవుతోంది.తెలుగుదేశం ఒంటరిగా పోటీ చేసే అవకాశం లేదు. జనసేన ఎలాగూ తమ పొత్తిళ్లలో బిడ్డే.. కాబట్టి తమతో ఆటాడు కుంటున్నట్టు టీడీపీ సీనియర్లు అసహనం వ్యక్తం చేస్తున్నారు. ముఖ్యమైన స్థానాలు పొత్తులో భాగంగా తమకే కావాలని మెలిక పెట్టడం కూడా తమ బలహీనతను ఆసరాగా చేసుకొనేనని ఆవేదన చెందుతున్నారు.

జనసేనకే పోలవరం ?

జాతీయ ప్రాజెక్టు పోలవరం నిర్మాణం దృష్ట్యా పోలవరం సీటు విషయంలో టీడీపీ,జనసేన నేతలు ఈ సీటు తమకు కావాలంటే తమకు కావాలని పంతం తో ఉన్నారు.ఎట్టి పరిస్థితి లోను పోలవరం వదులు కోవడాని తాము సిద్ధంగా లేము..అవసరం అయితే చింతలపూడి తీసుకోమని టీడీపీ స్థానిక నేతలు చెబుతున్నారు. కానీ జనసైనికులు తమకు పట్టున్న స్థానం, కేడర్ కలిగిన పోలవరం ఇచ్చి తీరాలని కోరుతున్నారు.బీజేపీ సైతం ఇదే కోరుతోంది. పైగా గతం లో ప్రజారాజ్యం పార్టీకి ఇక్కడ భారీగా దాదాపు32 వేల ఓట్లు వచ్చినట్టు గుర్తు చేస్తున్నారు.అంతే కాక పోలవరం టికెట్ కోసం తెలుగుదేశం పార్టీ లోను వర్గ పోరు తారాస్థాయికి చేరుకుంది. గత ఎన్నికల్లో టీడీపీ అభ్యర్థి బోరగం శ్రీనివాసులు టీడీపీ కన్వీనర్ గా ఉన్నారు. ఆయనదే సీటు అను కోగా మాజీ ఎమ్మెల్యే మొడియం శ్రీనివాసరావు ఆకస్మికంగా తెరమీదకు వచ్చారు. ఎలాగో లోకేష్ ప్రాపకం సంపాదించిన శ్రీనివాసరావు టికెట్ నాదే నని ధీమాగా లోపాయికారి ప్రచారం లో ఉన్నారు.ఈ లోగా వైసీపీ సిట్టింగ్ ఎమ్మెల్యే తెల్లం బాలరాజు సతీమణి రాజ్యలక్ష్మి నిఅభ్యర్థినిగా బరిలోకి దించారు. దీనితో తెలుగుదేశం లో కొత్త వాదం తెచ్చారు. దివంగత శాసన సభ్యుడు పూనెం సింగన్న దొర కోడలు చంద్రకళ పేరు పరిశీలిస్తున్నట్టు ప్రచారం చేస్తున్నారు .దీనితో కేడరంతా ఏమి జరుగుతోందోనని ఆసక్తి చూస్తున్నారు.

చింతలపూడి లో మూడు ముక్కలాట

– వర్గ రాజకీయాలకు చిరునామా గా పేరున్న చింతలపూడి పేరుకు ఎస్సీ స్థానం కానీ.. ఇక్కడ పెత్తనం "దొరల"దే రాజ్యం. .ఈ సంగతి స్థానికంగా తెలిసిందే సిట్టింగ్ ఎమ్మెల్యే వీఆర్ ఎలీజా దీన్ని మరింతగా ప్రాచుర్యం లోకి

# యూరప్ రైతుల ఆందోళన వెనుక..

సామ్రాజ్యవాద యుద్ధాలు, పెట్టుబడిదారీ విధానం వలన ఆయా దేశాల్లో సంక్షోభాలు ఏర్పడతాయన్న దానికి నేటి యూరప్ దేశాల్లో రైతుల ఆందోళనలే నిదర్శనం. రెండు ప్రపంచ యుద్ధాల వలన సామ్రాజ్యవాద దేశాలతో పాటు, ఆ కూటముల్లో ఉన్న దేశాల ప్రజలు తీవ్ర సంక్షోభానికి గురైయ్యారు. నేటి ఉక్రెయిన్– రష్యా యుద్ధం వలన రష్యాతో పాటు యూరోపియన్ యూనియన్ దేశాలు సంక్షోభాన్ని ఎదుర్కొంటున్నాయి. యూరోపియన్ దేశాల యూనియన్ రైతాంగం ఎదుర్కొంటాయన్న సమస్యలలో ప్రధానమైనది పంటలకు న్యాయమైన ధరలు, వాటి విక్రయాలు. రష్యా యుద్ధం ఫలితంగా ఉక్రెయిన్ నుండి ఆహారాల ఎగుమతులు చాలా దేశాలకు ఆగిపోయిన సందర్భంలో అమెరికా సూచనల ప్రకారం యూరప్ దేశాలు ఉక్రెయిన్ నుండి పెద్ద ఎత్తున చవకగా ఆహార ధాన్యాల దిగుమతి అవుతున్న నేపథ్యంలో స్థానిక రైతాంగం వ్యవసాయ ఉత్పత్తుల ధరలు పడిపోయి నష్టాలను ఎదుర్కొంటాయి. ఇతర దక్షిణ అమెరికా దేశాల నుంచి చక్కెర, ఆహార ధాన్యాలు, మాంసం దిగుమతులను మరింతగా పెంచుకునేందుకు యూనియన్ తాజాగా ఒప్పందం చేసుకోవడంతో యూరప్ రైతాంగం తీవ్ర ఆందోళన చెందుతోంది.ఆహార దిగుమతులతో పాటు యూరోపియన్ పర్యావరణ నిబంధనలు ఆ దేశాల రైతాంగంలో తీవ్ర వ్యతిరేకత చోటుచేసుకున్నది. పర్యావరణ పరిరక్షణకు ప్రతి రైతు 4% సాగు భూమిని నిరంతర కాలం ఖాళీగా వదిలివేయాలన్న నిబంధన యూరప్ దేశాలన్నీ అమలు చేస్తున్నాయి. ఇంతేకాకుండా ప్రతి సంవత్సరం పంట మార్పిడి తప్పనిసరి చేశాయి. రసాయనిక మందుల వాడకం లేనిదే దిగుబడులు రాని పరిస్థితుల్లో వాటి వాడకం 20% తగ్గించాలని రైతాంగంపై వత్తిడి తీవ్రతరం చేశాయి. సాగు అవసరాలకు వినియోగిస్తున్న పెట్రోల్, డీజిల్‌పై ఇస్తున్న సబ్సిడీ ఎత్తివేయాలని యూరోపియన్ యూనియన్ నిర్ణయం తీసుకుంది. ఫలితంగా రైతాంగం సాగు వ్యయం విపరీతంగా పెరుగుతుందని తీవ్ర ఆందోళన చెందుతున్నారు. యూరప్ అతి పెద్ద వ్యవసాయ ఉత్పత్తిదారులైన జర్మనీ, ఫ్రాన్స్ రైతాంగం ఆ దేశాల పాలకుల విధానాలను తీవ్రంగా వ్యతిరేకిస్తున్నారు. పోర్చుగల్ నుంచి చవకగా వచ్చి పడుతున్న వ్యవసాయ ఉత్పత్తులు తమను పుట్టి ముంచడంతో స్పెయిన్ రైతాంగం భయపడుతోంది.గత కొద్ది సంవత్సరాల్లో యూరోపియన్ యూనియన్ దేశాల్లో వాతావరణ పరిస్థితులు సేద్యానికి అనుకూలంగా లేవు. నదుల్లో నీటిమట్టం తగ్గి సేద్యానికి నీటి లభ్యత తగ్గింది. ఫలితంగా రైతాంగ తీవ్ర ఒడిదుడుకులకు లోనవుతోంది. నెదర్లాండ్‌లో వాల్ నది నీటి మట్టం పడిపోయింది. ఉత్తరాన ప్రవహించే మరో నది ఇసెల్ చిన్నపాయగా మారింది. నదుల్లో నీరు విషపూరిత ప్రమాద స్థాయికి చేరింది. నదుల్లో ఈతలు కొట్టరాదని, పెంపుడు కుక్కలను నీటిలో విడిచి పెట్టరాదని అధికారులు హెచ్చరికలు జారీ చేశారు. స్పెయిన్‌లోని దక్షిణ ప్రాంతం ఎండలతో భగభగలాడుతున్నది. అక్కడి అండలూసియా ప్రాంతం, ఐరోపాలోని ప్రధాన వ్యవసాయ ప్రాంతాలలో ఒకటి. ఎండల వాతావరణంతో అక్కడి పంటలకు నీరు అందటం లేదు. నీరు లభించక పంటలు నష్టపోతామని రైతులు ఆందోళన చెందుతున్నారు. స్పెయిన్ ప్రధాన నదుల్లో ఒకటైన గ్వాదల్ క్విలిర్ నదిలో సాధారణ నీటి మట్టంలో నాలుగో వంతు నీరు మాత్రమే ఉంది. వ్యవసాయం విస్తృతంగా ఉండటంతో నీటి అవసరం ఎక్కువగా వుంది. నదుల్లో నీటి మట్టం పడిపోవడంతో వ్యవసాయదారుల్లో ఆందోళన నెలకొంది. ఇటలీలోనూ నీటి లభ్యత తగ్గింది.ఇతర దేశాల నుంచి ఆహార ధాన్యాల దిగుమతి కారణంగా యూరప్ దేశాలు సంక్షోభాన్ని ఎదుర్కొంటున్నాయి. వ్యవసాయ ఉత్పత్తుల ధరలు వేగంగా క్షీణిస్తూ ఉండటంతో రైతులు అప్పుల్లో కూరుకుపోతున్నారు.ఫ్రాన్స్‌లో 10 నుంచి 15% పొలాలపై ఒక బిలియన్ యూరోలకు మించి రుణాలు ఉండటంతో రైతులు దివాలా స్థితిలో ఉన్నారని ఆ దేశ వ్యవసాయ శాఖ మంత్రి అంచనా వేశారు. పాల ధరల పతనంపై 28 దేశాల వ్యవసాయ మంత్రుల సమావేశం ప్రధానంగా చర్చించింది. ఇతర దేశాల మార్కెట్లలో అవకాశం కల్పించేందుకు రాజకీయ నాయకులు చర్యలు తీసుకోవాలని ఐరిష్ రైతాంగ సమాఖ్య సూచించింది.యూరోపియన్ యూనియన్ దేశాల రైతు వ్యతిరేక



విధానాలను నిరసిస్తూ ఈ క్రింది డిమాండ్లకై ఆ దేశాల రైతాంగం ఆందోళన బాట పట్టారు. ఆహారోత్పత్తుల దిగుమతులను ఇయు అరికట్టాలి. ఉక్రెయిన్ ఆహారోత్పత్తులను ఆసియా దేశాలకు మళ్ళించేలా చేయాలి. ఉక్రెయిన్ నుంచి పౌల్ట్రీ, గుడ్లు, చక్కెర దిగుమతులు నిలిపివేయాలి. సాగుపై ప్రభుత్వపరంగా పన్నుల భారాన్ని తగ్గించాలి. 4% భూమిని ఖాళీగా వదలాలన్న నిబంధన ఎత్తివేయాలి. పర్యావరణ నిబందనలు సడలించాలి. పెట్రోల్, డీజిల్‌పై సాగు సబ్సిడీలను కొనసాగించాలని, పంటల బీమా పథకం ప్రీమియం పెంచరాదని, నష్టపోయిన రైతులకు పరిహారం చెల్లించాలని డిమాండ్ చేస్తూ జర్మనీ, ఫ్రాన్స్, ఇటలీ, బెల్జియం, పోలెండ్, స్పెయిన్, రుమేనియా, హంగరీ, గ్రీస్, పోర్చుగల్, స్లోవేకియా, లిధువేనియా, బల్గేరియా దేశాల్లో రైతులు ఆందోళన చెందుతున్నారు.జర్మనీలో అధిక ఇంధన ధరలకు వ్యతిరేకంగా వారం రోజుల నిరసన కార్యక్రమంలో తమ ట్రాక్టర్లతో 10 వేల మంది రైతులు సెంట్రల్ బెర్లిన్ వీధుల్లోకి వచ్చి ఆర్థిక మంత్రి క్రిష్టియన్ విండన్‌కి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. బ్రెస్సెల్స్ (బెల్జియం) ఫిబ్రవరి 2న ఉక్రెయిన్‌కి తాజా నిధులు మంజూరు చేస్తూ ఇయు నాయకులు సమావేశం నిర్వహించారు. నిరసనకారుల సమావేశానికి ముందు తెల్లవారుజామున తమ ట్రాక్టర్లతో కొమ్ములు మోగించారు. గుడ్లు విసిరారు, మంటలు ఆర్పారు, తర్వాత బ్రస్సెల్స్ వెళ్ళారు.రాజధాని బెల్జియంలో ప్రణాళికాబద్ధమైన ప్రదర్శనలో వెయ్యి ట్రాక్టర్లతో రైతులు ఉన్నారు. గ్రీస్‌లో రెండవ అతిపెద్ద నగరమైన థెస్సులోనికి రైతులు ట్రాక్టర్లతో కవాతు తొక్కారు. ఫ్రాన్స్‌లో నిరసన తెలుపుతున్న రైతులు పారిస్ వెలుపల, లియోన్, టౌలెస్ నగరాల్లో రోడ్లను బ్లాక్ చేశారు.యూరోపియన్ ప్రభుత్వాలు తమ కోర్కెలు నెరవేర్చక పోతే ఆందోళన ఉధృతం అని హెచ్చరిక చేశారు. రైతుల ఆందోళన ఫలితంగా యూరప్ దేశాల్లో తీవ్రమైన ట్రాఫిక్ సమస్యలు ఏర్పడ్డాయి. పోలీసులు, రైతుల మధ్య తీవ్ర తోపులాట, వాదోపవాదాలు జరిగాయి. అనేక మంది రైతులను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. యూరప్ దేశాల పాలకులకు వ్యతిరేకంగా రైతాంగం ఆందోళనకు మద్దతుగా 73% మంది ప్రజలు అభిప్రాయపడ్డారు. ఇది ఫ్రాన్స్ అధ్యక్షుడు మెక్రాన్ కూ ఇతర దేశాల పాలకులకు తీవ్ర ఆందోళన కలిగించింది.దీన్ని గమనించిన ఇయు అధ్యక్షులు ఉర్సులా వాన్ డెర్ లెయన్ సభ్య దేశాల్లో వ్యవసాయ సమాజంలో పెరుగుతున్న నిరుత్సాహాన్ని, వ్యతిరేకతను గ్రహించి రైతుల ఆందోళనను చల్లార్చేందుకు బ్రసెల్స్‌లోని యూరోపియన్ పార్లమెంట్‌లో చర్చను ప్రారంభించారు. యూరప్ దేశాల వ్యవసాయ సంక్షోభ నివారణ కోసమంటూ 500 మిలియన్ల యూరోలను విడుదల చేసింది. యుద్ధాలకు, ఆర్థిక, రాజకీయ, వ్యవసాయ సంక్షోభాలకు సామ్రాజ్యవాద పెట్టుబడిదారీ విధానమే కారణం. రెండు ప్రపంచ యుద్ధాలు దీన్నే రుజువు చేసింది. పెట్టుబడిదారీ వ్యవసాయం కూడా సంక్షోభానికి నిరాకరించబడదు, అమెరికా ప్రపంచ ఆధిపత్య వ్యూహాత్మక విధానం వలన పెట్టుబడిదారీ దేశాలు కూడా సంక్షోభానికి గురవుతున్నాయని, నేటి యూరోపియన్ యూనియన్ దేశాల్లో రైతులు ఎదుర్కొంటున్న సంక్షోభం అందులో భాగమని ఆ దేశాల రైతాంగం గ్రహించి అమెరికా సామ్రాజ్యవాదాన్ని, యుద్ధాలకు వ్యతిరేకంగా ఇతర దేశాల ప్రజలతో కలసి ఐక్యంగా ఉద్యమించాలి.

# కాంగ్రెస్‌ను అంతకంతకూ దిగజారుస్తున్నాయా?



న్యూఢిల్లీ,దేశానికి స్వాతంత్ర్యం తెచ్చిన క్రెడిట్..పార్టీ నిండా ఎవరెస్ట్ శిఖరం స్థాయిలో ప్రజాదరణగలిగిన నాయకులు, పరాయి పాలన నుంచి విముక్తి పొందిన దేశాన్ని భాషలు, ప్రాంతాలకతీతంగా ఐక్యంగా ఉంచగల సామర్థ్యం ఎన్నికలు జరిగే ప్రతిసారీ మరింత బలపడుతున్నట్టుగా సీట్లు పెంచుకోవడం, చీలికలు వచ్చినా. ప్రజలందరికీ ప్రాతినిధ్యం వహించే పార్టీలా నిలవడం. దేశంలో అతిపెద్ద పురాతన పార్టీ అయిన కాంగ్రెస్ ఘనతల గురించి ఎంత చెప్పుకున్నా తక్కువే.అందరూ ఒప్పుకున్నా.. ఒప్పుకోకపోయినా.. ఒకప్పుడు భారత్ అంటే కాంగ్రెస్‌కాంగ్రెస్ అంటే భారత్‌రాజకీయం అంటే కాంగ్రెస్ కాంగ్రెస్ అంటే రాజకీయం. మరి అలాంటి కాంగ్రెస్ ఇప్పుడు ఏ స్థితిలో ఉంది..? దేశరాజకీయాల్లో ఏ పాత్ర పోషిస్తోంది? వచ్చే ఎన్నికల తర్వాత కాంగ్రెస్ భవిష్యత్ ఏంటి..?దేశంలో ఒకప్పుడు ఎన్నికలు జరిగితే విజయం ఎవరిది అని పెద్దగా ఆలోచించాల్సిన పనిలేదు. రాష్ట్రాల్లో, జాతీయస్థాయిలో ఎక్కడైనా నిలిచేది, గెలిచేది కాంగ్రెసే. కమ్యూనిస్టులు సహా మిగిలిన చిన్నాచితకా ప్రతిపక్షాలన్నీ సీట్ల లెక్కలకే పరిమితం. కాంగ్రెస్‌కు అపజయం అన్నది తెలియని కాలమది.అప్పుడు కాంగ్రెస్ గెలవడం కోసమే ఎన్నికలు.

ఎన్నికలు జరిగిన ప్రతిసారీ

ఎన్నికలు జరిగిన ప్రతిసారీ కాంగ్రెస్ బలం మరింత స్పష్టంగా దేశానికి, ప్రపంచానికి అర్థమయ్యేది. ఆ బంగారు కాలం నుంచి కాంగ్రెస్%ూ% చివరకు ఎన్నికలంటే భయపడేస్థితిలోకి దిగజారింది. ఇప్పుడు అసెంబ్లీ, సార్వత్రిక.. ఎన్నికలేవైనా%ూ%కాంగ్రెస్ బలహీనస్థితిని కళ్లకు కడుతున్నాయి. ఒక్కొక్కటిగా రాష్ట్రాల్లో అధికారం చేజారిపోవడం, జాతీయస్థాయిలో సీట్ల సంఖ్య తగ్గిపోవడం%ూ%వంటి ఫలితాలే కాంగ్రెస్‌కు ఎదురవుతున్నాయి.పార్టీ బలంగా ఉన్నప్పుడు నాయకులూ బలంగానే ఉంటారు. పార్టీకి కట్టుబడి ఉంటారు. సిద్ధాంతాల గురించి మాట్లాడతారు. ఎక్కడెక్కడినుంచో వచ్చి అధికారపార్టీలో చేరేందుకు పోటీపడుతుంటారు. ఒక్క మాటలో చెప్పాలంటే..బెల్లం చుట్టూ ముసిరే ఈగల్లా ఉంటారు. పార్టీ అవసరాలను అర్థం చేసుకుంటారు. పరిస్థితుల దృష్ట్యా ప్రాధాన్యత దక్కకపోయినా సర్దుకుపోతారు. మరో అవకాశం కోసం వేచిచూస్తుంటారు. కుదిరినప్పుడల్లా పార్టీ భక్తి చాటుకుంటారు.అధినాయకత్వంతో అపరిమిత వినయ, విధేయలతో నడుచుకుంటారు. అలాంటి నాయకులెందరినో కాంగ్రెస్ చూసింది. కార్యకర్త స్థాయి నుంచి నియోజకవర్గం, జిల్లా, రాష్ట్రాలను శాసించే స్థాయికి చేర్చింది. ఎందరినో నాయకులుగా తీర్చిదిద్దింది. దేశంలో రాజకీయనేత అంటే కాంగ్రెస్ నాయకుడే అనే స్వర్ణయుగం ఒకటి హస్తం పార్టీకి తెలుసు.

పరిస్థితి ఎలా ఉందంటే?

కానీ ఇప్పుడు కాంగ్రెస్ పరిస్థితి ఎలా ఉందంటే.అసలు పార్టీలో ఏ నాయకుడు ఉంటాడో, ఏ నాయకుడు ఉండడో తెలియదు. ఎవరు ఎప్పుడు ఎందుకు అలుగుతారో అర్థం కాదు. సిద్ధాంతాలకు కట్టుబడి ఉండేవారు కనిపించరు. మొత్తంగా కాంగ్రెస్‌లో మిగిలిఉండే నేతలెందరన్నది ప్రజలకే కాదు%ూ%అగ్రశ్రేణీ నాయకత్వానికి తెలియదు.నిజానికి 1990ల ప్రారంభంలో అప్రతిహత విజయాల దశ ముగిసిన తర్వాత కాంగ్రెస్‌తో గెలుపోటములు దోబూచులాటలు కొనసాగుతూనే ఉన్నాయి. కానీ మునుపటికాలనికి, ఇప్పటికీ తేడా కాంగ్రెస్..ఆ పార్టీ చరిత్రలోనే ఎన్నడూ లేనంతగా బలహీనపడడం. అదే సమయంలో బీజేపీ%ూ% ఆ పార్టీ చరిత్రలో ఎప్పుడూ లేనంత స్థాయిలో బలంగా ఉండడం. ఈ పరిస్థితులే కాంగ్రెస్‌ను అంతకంతకూ దిగజారుస్తున్నాయి. కాంగ్రెస్‌తో కలిసి నడిచే మిత్రపక్షాలకూ హస్తంపార్టీ గతవైభవం గుర్తురావడం లేదు.కాంగ్రెస్‌తో కలిసి నడిచేందుకు సిద్ధమైనప్పటికదిశానిర్దేశం చేసే స్థితి%ూ%ఆ పార్టీకివ్వకుండా..ముందు అడుగులు తాము వేయాలని, నాయకత్వం స్థానంలో తాముండాలని మిత్రపక్షాలు తహతహలాడుతున్నాయి. మిత్రపక్షాలే కాదు%ూ%పార్టీలోని సీనియర్లూ సిద్ధాంతాలకు కట్టుబడడానికి, పార్టీ అవసరాల కోసం త్యాగాలు చేయడానికి, ఒక్కతాటిపై నడిచి కాంగ్రెస్‌కు పునర్వైభవం సాధించడానికి సిద్ధంగా లేరు.

మొహం చాటేస్తున్నారు..

ఒకరు కాదు.. ఇద్దరు కాదు యూపీఏ హయాంలో కేంద్రమంతులుగా చక్రం తిప్పినవారు, పాలనావిధానాలను శాసించినవారు, రాష్ట్రాల ముఖ్యమంత్రులుగా బలమైన నేతలుగా ఉన్నవారు, అధికారపార్టీ ముఖచిత్రంగా మారేందుకు అలుపెరగక శ్రమించినవారంతా%ూ% కాంగ్రెస్ ప్రతిపక్షంగా ఉన్న ఈ పదేళ్ల నుంచి ఒక్కొక్కళ్లుగా మొహం చాటేస్తున్నారు. 2004–2014 మధ్య సోనియాగాంధీ ఆదేశాలను శిరసావహించిన వారిలో కొందరు.వరుసగా రెండోసారి పార్టీ అధికారం కోల్పోయిన వెంటనే తిరుగుబావుటా ఎగరేశారు. G23, G26లపేరుతో అసంతృప్తనేతలుగా మారి సమావేశాలు నిర్వహించిబహిరంగ లేఖలు రాస క్రమశిక్షణను ఉల్లంఘించారు. గాంధీ–నెహ్రూ వారసత్వాన్ని అందిపుచ్చుకోవడమే కాంగ్రెస్‌కు బలమని చెప్పినవాళ్లే పార్టీ నాయకత్వాన్ని గాంధీకుటుంబేతర వ్యక్తికి అప్పగించాలన్న డిమాండ్లు లేవదీశారు.గులామ్‌నబీ ఆజాద్, కపిల్ సిబాల్, అశోక్ చవాన్, కమల్‌నాథ్ ఇలా చెప్పుకుంటూపోతే%ూ%గాంధీయేతర కుటుంబం తర్వాత కాంగ్రెస్‌లో అగ్రనేతలుగా చెప్పుకునేవారిలో ఇప్పుడు పార్టీలో మిగిలేవారెవరో తెలియడం

# రాహుల్‌గాంధీ యాత్రలో పాల్గొనను

న్యూఢిల్లీ,లోక్‌సభ ఎన్నికలు సమీపిస్తున్న వేళ విపక్ష ఇండియా కూటమి వరుస షాక్‌లతో ఉక్కిరిబిక్కిరి అవుతోంది. వరుసగా ఒక్కొక్క పార్టీలు కూటమిని వీడుతుండటం.. పలు పార్టీలు సీట్లపై తేల్చిచెప్పాలని నిలదీస్తుండటంతో కూటమి ఉనికి ప్రశ్నార్థకంగా మారుతోంది. ఇప్పటికే.. కూటమిలోని కీలక నేత నితీష్ కుమార్ బీజేపీ నేతృత్వంలోని ఎన్డీయే కూటమితో జత కట్టగా.. సీట్ల విషయంలో విభేధాలు తలెత్తడంతో బెంగాల్ సీఎం మమతా బెనర్జీ కాంగ్రెస్ పార్టీపై ఫైర్ అయ్యారు. లోక్‌సభ ఎన్నికల్లో బెంగాల్ లో కాంగ్రెస్‌కు సీట్లు ఇవ్వబోమని ఒంటరిగా పోటీ చేస్తామని స్పష్టంచేశారు. అంతేకాకుండా.. జమ్ముకశ్మీర్ మాజీ సీఎం ఫరూక్ అబ్దుల్లా కూడా పార్లమెంట్ ఎన్నికల్లో నేషనల్ కాన్ఫరెన్స్ ఒంటరిగా పోటీ చేస్తుందని ప్రకటించారు. కశ్మీర్‌లో తమకు ఏ పార్టీతో పొత్తు ఉండదని స్పష్టం చేశారు. కేజ్రీవాల్ నేతృత్వంలోని ఆప్ కూడా కాంగ్రెస్ తో అంటిముట్టకుండానే వ్యవహరిస్తూ ఒక్కోచోట అభ్యర్థులను ప్రకటిస్తూ వస్తోంది.. పంజాబ్‌లోనూ కూటమితో సంబంధం లేకుండా ఒంటరిగా బరిలోకి దిగుతామని ఆప్ ఇప్పటికే ప్రకటించింది. ఈ క్రమంలోనే ఉత్తరప్రదేశ్‌లో కూటమితో సంబంధం లేకుండా 16 మంది అభ్యర్థులతో తొలి జాబితాను ప్రకటించిన సమాజ్ వాదీ పార్టీ అధ్యక్షుడు అఖిలేష్ యాదవ్.. తాజాగా.. సంచలన వ్యాఖ్యలు చేసి ఇండియా కూటమిని మరోసారి ఇరకాటంలో పడేశారు. ప్రస్తుతం కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ చేపట్టిన 'భారత్ జోడో న్యాయ్ యాత్ర' ఉత్తర ప్రదేశ్ లో కొనసాగుతోంది. ఈ తరుణంలో కాంగ్రెస్ 'భారత్ జోడో న్యాయ్ యాత్ర'లో సమాజ్‌వాదీ పార్టీ చేరడంపై ఆ పార్టీ అధినేత అఖిలేష్ యాదవ్ కీలక ప్రకటన చేశారు. సీట్ల పంపకం జరిగితేనే యాత్రలో పాల్గొంటానని తేల్చి చెప్పారు. సీట్ల పంపకం ఇంకా ఖరారు కాలేదని.. ఖరారు అయితేనే పార్టీ చేపట్టిన యాత్రలో పాల్గొంటానని తెలిపారు. సోమవారం సమాజ్‌వాదీ పార్టీ అధ్యక్షుడు అఖిలేష్ యాదవ్ మాట్లాడుతూ.. పొత్తుకు సంబంధించి ఇంకా చర్చలు కొనసాగుతున్నాయని, తమకు జాబితా అందిందని తెలిపారు. ఎంపీ సీట్లకు సంబంధించిన జాబితా కూడా ఇచ్చామని చెప్పారు. సీట్ల పంపకం ముగిసిన వెంటనే సమాజ్ వాదీ పార్టీ తమ న్యాయ యాత్రలో చేరుతుందని స్పష్టంచేశారు. కాగా.. అంతకుముందు అఖిలేష్ యాదవ్.. యూపీలోని 80 పార్లమెంట్ స్థానాల్లో 15 సీట్లను మాత్రమే కాంగ్రెస్ కు ఇచ్చేందుకు సుముఖంగా ఉన్నట్లు సమాచారం.. దీనిపై కాంగ్రెస్ నిర్ణయం తర్వాత.. తాను ఆలోచిస్తానని చెప్పినట్లు తెలుస్తోంది. ఇలా.. ఇండియా కూటమిలో.. ఒక్కో రాష్ట్రంలో ఒక్కోతీరులా పరిస్థితి మారిపోయింది.. కీలక పార్టీలన్నీ షాకిస్తుండటంతో ఇండియా కూటమి ఉనికి ప్రశ్నార్థకంగా మారుతుందా.. అన్న సందేహాలు కూడా కలుగుతుండటం.. చర్చనీయాంశంగా మారింది.

# మరోసారి ఈడీ విచారణకు కేజ్రీవాల్ డుమ్మా

న్యూఢిల్లీ,మనీలాండరింగ్ సంబంధించిన ఎక్సైజ్ పాలసీ కేసుకు సంబంధించి ఢిల్లీ ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్ ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఈడీ) ముందు విచారణకు హాజరుకాబోరని ఆమ్ ఆద్మీ పార్టీ (ఆప్) వర్గాలు సోమవారం తెలిపాయి. ఈడీ సమన్లు చట్టవిరుద్ధమని, సమన్ల చెల్లుబాటు అంశం ప్రస్తుతం కోర్టులో ఉందని ఆప్ పేర్కొంది. పదేపదే సమన్లు పంపే బదులు ఈడీ కోర్టు నిర్ణయం కోసం వేచిచూడాలి' అని పార్టీ వర్గాలు తెలిపాయి. ఢిల్లీ ఎక్సైజ్ పాలసీ 2021–22 కేసులో అవకతవకలకు సంబంధించిన మనీలాండరింగ్ దర్యాప్తుకు సంబంధించి ఈడీ సమన్లను కేజ్రీవాల్ ఐదోసారి దాటవేశారు. దీంతో ఈడీ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేజ్రీవాల్ ఫిబ్రవరి 17న వీడియో కాన్ఫరెన్స్ ద్వారా కోర్టుకు హాజరయ్యారు. వర్చువల్ గా హాజరైన కేజ్రీవాల్ తాను కోర్టు ప్రొసీడింగ్స్ లో పాల్గొనాలని అనుకున్నానని, అయితే బడ్జెట్ సమావేశాల కారణంగా హాజరు కాలేకపోయానని కోర్టుకు తెలిపారు. అదనపు చీఫ్ మెట్రోపాలిటన్ మేజిస్ట్రేట్ దివ్య మల్హోత్రా కేజ్రీవాల్ దాఖలు చేసిన మినహాయింపు పిటిషన్ను శనివారం అనుమతించారు. కోర్టులో హాజరు కోసం మార్చి 16, 2024 ను వాయిదా వేశారు. పీఎంఎల్ఏ సెక్షన్ 50కి అనుగుణంగా హాజరు కానందుకు క్రిమినల్ ప్రొసీజర్ కోడ్లోని సెక్షన్ 190 (1)(ఎ), 200, ఇండియన్ పీనల్ కోడ్లోని సెక్షన్ 174, ప్రివెన్షన్ ఆఫ్ మనీ లాండరింగ్ యాక్ట్ (పీఎంఎల్ఏ) సెక్షన్ 63(4) కింద ఈడీ తాజాగా కేసు నమోదు చేసింది. మద్యం విధాన రూపకల్పన, ఖరారుకు ముందు జరిగిన సమావేశాలు, లంచం ఆరోపణలు వంటి అంశాలపై ఈ కేసులో కేజ్రీవాల్ వాంగ్మూలాన్ని నమోదు చేయాలని ఈడీ భావించింది. 2022లో గోవాలో జరిగిన అసెంబ్లీ ఎన్నికల ప్రచారంలో భాగంగా ఆప్ నేత సంజయ్ సింగ్, ఆయన అనుచరుడు సర్వేష్ మిశ్రా పేర్లతో 2023 డిసెంబర్ 2న దాఖలు చేసిన ఆరో చార్జిషీట్లో ఈ విధానం ద్వారా వచ్చిన రూ.45 కోట్ల ముడుపులను ఆప్ దారి మళ్లించిందని ఈడీ ఆరోపించింది. ఈ కేసులో ఇప్పటికే ఇద్దరు ఆప్ సీనియర్ నేతలు మనీష్ సిసోడియా, సంజయ్ సింగ్ జ్యుడీషియల్ కస్టడీలో ఉన్నారు. అప్పటి ఢిల్లీ ఉపముఖ్యమంత్రిగా ఉన్న సిసోడియాను పలు దఫాలుగా విచారించిన అనంతరం ఫిబ్రవరి 26న సీబీఐ అరెస్టు చేసింది. అక్టోబర్ 5న రాజ్యసభ సభ్యుడైన సింగ్ ను ఈడీ అరెస్టు చేసింది. అయితే పార్లమెంట్ ఎన్నికలు సమీపిస్తుండటంతో మద్యం పాలసీ కేసు ఆప్ వర్గాల్లో ఆందోళన కలిగిస్తోంది.

# అందుకే భయం...

అమరావతి,ప్రత్యేక హెూదా సహా ఏపీకి విభజన చట్టంలో ఏ ఒక్క హామీని సాధించలేకపోయ నారు. ఏపీలో రెండు ప్రభుత్వాలు ఇద్దరు ముఖ్యమంత్రులు అయినా కూడా ఏపీకి న్యాయం జరగడం లేదు. ఇదే మాజీ ఎంపీ ఉండవల్లి అరుణ్ కుమార్ ఆవేదన. గత అయిదేళ్ళూ ముఖ్యమంత్రిగా పనిచేసిన చంద్రబాబు బీజేపీతో పొత్తు ఉండి కూడా కేంద్రాన్ని నిలదీయలేకపోయారు. ప్రత్యేక హెూదా సహా ఏపీకి విభజన చట్టంలో ఏ ఒక్క హామీని సాధించలేకపోయారు. . ఇపుడు జగన్ కూడా అదే చేశారు ఆయన నిందించారు. అయిదేళ్ళు సీఎంగా ఉన్న జగన్ విభజన చట్టాన్ని అమలు చేయమని ఎందుకు కోరడంలేదు అని ఆయన ప్రశ్నించారు. ఎందుకు భయపడకుండా నిలదీశారు. నాడు చంద్రబాబు నేడు జగన్ ఇద్దరూ కేసుల భయంతోనే భయపడకుండా జనాలు అనుకుంటున్నారని అన్నారు. కేసులు ఈ దేశంలో ఎవరి మీద లేవని ఆయన ప్రశ్నించారు. నిజాయతీపరుడిని అని చెప్పుకుంటున్న కేజ్రీవాల్ మీదనే కేసులు ఉన్నాయని అన్నారు. అలాగే ప్రభుత్వ పాఠశాలలను ప్రైవేటు కి ధీటుగా మార్చిన ఆప్ మంత్రి సిసోడియాను ఏడాదికి పైగా జైలులో ఉంచారని ఆయన గుర్తు చేశారు. కేసులకు భయపడడం అన్నది తప్పు అని అన్నారు. జైలుకు వెళ్ళిన ప్రతీవారూ గెలుస్తూనే ఉన్నారని జగన్ నుంచి రేవంత్ రెడ్డి వరకూ అందరూ సీఎంలు అయ్యారు అని ఆయన చెప్పుకొచ్చారు. చంద్రబాబు కూడా ఇపుడు జైలుకు వెళ్లారు. ఆయన కూడా గెలుస్తారు అని అంటున్నారు అని ఉండవల్లి ఆసక్తికరమైన కామెంట్స్ చేశారు. రెండు రోజుల్లో పెద్ద గుడ్ న్యూస్ కేసులకు భయపడడం అన్నది దండుగ అని ఆయన చెప్పారు. జైలుకు వెళ్ళినా అధికారం దక్కుతోంది

# ఎన్నికల తరువాత షర్మిల పరిస్థితి ఏమిటి?



అమరావతి,ఏపీ కాంగ్రెస్ అధ్యక్షురాలిగా నియమితులయ్యాక, తెలంగాణ కోడలి అవతారం నుంచి వైఎస్ కూతురి అవతారంలోకి మారారు వైఎస్ షర్మిల. కాంగ్రెస్ నేతగా కన్నా, జగనన్న సోదరిగా ఎక్కువ ప్రసంగాలు ఇస్తున్నారు. కుటుంబ గొడవలు అన్నీ రోడ్డు మీదకు తెచ్చారు. జనాలకు క్లారిటీ షర్మిలనే ఇచ్చారు. ఆస్తి గొడవల నేపథ్యంలో అన్న చె÷-లలెలు చెరో వైపు వున్నారని. కానీ ఇక్కడ ఆడబిడ్డ అయినా కూడా షర్మిలకు ఎందుకో రావాల్సిన సింపతీ రావడం లేదు. బహుశా ఆమె తనంతట తాను జనాల్లోకి వచ్చి, రాజకీయాలు మాట్లాడకుండా, అన్న తనకు అన్యాయం చేసారు అని మొరపెట్టుకుని వుంటే అది వేరేగా వుండేది.జగన్ ను జైల్లో పెట్టిన కాంగ్రెస్ లో చేరి, అన్న పాలన మీద రాళ్లేయడం వల్ల షర్మిల అనుకున్న లక్ష్యాన్ని చేరలేకపోతున్నారు. మొదటి మూడు రొజుల్లో జరిగిన హడావుడి రాను రాను పర్సనల్ గొడవగా మారిపోయింది. షర్మిల స్పీచ్ లు జనాలు తప్పట్లు కొట్టడంతో సరిపోతోంది. ఒక్క నాయకుడు షర్మిలను నమ్ముకుని కాంగ్రెస్ లో చేరింది లేదు. వైకాపా వదిలితే తేదేపాలో చేరుతున్నారు, భాజపాలో చేరుతున్నారు తప్ప కాంగ్రెస్ లో కాదు. సరే ఎన్నికలు వస్తాయి. షర్మిలను తోడు తీసుకుని చంద్రబాబు యుద్ధం చేసి జగన్ మీద గెలవచ్చు. గెలవకపోవచ్చు. గెలవకపోతే ఇక కాంగ్రెస్ పార్టీ అనేది మళ్లీ జనాలు మరిచిపోతారు. షర్మిల రాకముందు ఎలా వుందో అలా అయిపోతుంది. అప్పుడు షర్మిల పరిస్థితి ఏమిటి? లేదూ చంద్రబాబు గెలిచారు అనుకుందాం. అప్పుడు మాత్రం షర్మిల చేసేది ఏముంటుంది? వైకాపాలో మిగిలినవారు ఏమన్నా నేరుగా వెళ్లి కాంగ్రెస్ లో కలిసిపోతారా? కాదు కదా? మరింక అప్పుడు మాత్రం షర్మిల చేసేది ఏముంటుంది? నా వల్లే కేసీఆర్ ఓడారు అని తెలంగాణలో చెప్పుకున్నట్లు ఆంధ్రలో కూడా ఒకటి రెండు సార్లు చెప్పడానికి మినహా మరెందుకు వుండదు. కాదూ అంటే కాంగ్రెస్ అధిష్టానాన్ని మంచి చేసుకుని, కర్ణాటక, తెలంగాణలో ఏవైనా పనులు జరిపించుకోవచ్చు. కానీ ఇక్కడో సమస్య వుంది. ఎప్పుడు ఎన్నికలు జరిగినా, ఓడిపోయిన తరువాత సింపుల్‌గా పిసిసి అధ్యక్షులను తీసి పక్కన పెట్టడం అన్నది కాంగ్రెస్ కు అలవాటు. అది గమనించి షర్మిల ముందుకు వెళ్లాల్సి వుంటుంది.

# బీజేపీ,బీజేపీ పొత్తుపై ఊహాగానాలు!!

హైదరాబాద్,తెలంగాణ పాలిటిక్స్‌లో బ్రేకింగ్ న్యూస్ ఇది. త్వరలో ఢిల్లీకి వెళ్లనున్నారు బీఆర్ఎస్ అధినేత, మాజీ సీఎం కేసీఆర్. అసెంబ్లీ ఎన్నికల్లో ఓటమి తర్వాత తొలిసారి ఢిల్లీకి వెళుతున్నారు కేసీఆర్. పార్లమెంట్ ఎన్నికల్లో బీజేపీ, బీజేపీ పొత్తుపై ఊహాగానాలు వస్తున్నాయి. ఢిల్లీలో కేసీఆర్ ఎవరెవరిని కలుస్తారన్న దానిపై ఉత్కంఠ నడస్తోంది. తాజా రాజకీయాల నేపథ్యంలో కేసీఆర్ ఢిల్లీ పర్యటనకు వెళ్తుండటంతో ప్రాధాన్యత సంతరించుకుంది. అసెంబ్లీ ఎన్నికల్లో ఓటమి నుంచి ఇప్పుడిప్పుడే బయటికొస్తున్న బీఆర్ఎస్.. లోక్‌సభ ఎన్నికల కోసం ఆచితూచి అడుగులు వేస్తోంది. ఇప్పటికే సిట్టింగ్ ఎంపీ వెంకటేష్ నేత పార్టీని వీడారు. అయినా సరే.. కార్ ఓవర్‌లోడ్ అయింది కాబట్టి వెళ్లే వాళ్లను ఆపబోం అంటూ స్టేట్‌మెంట్ ఇచ్చింది బీఆర్ఎస్. వచ్చే లోక్‌సభ ఎన్నికలు బీఆర్ఎస్‌కు చాలా ప్రెస్టేజియస్. కచ్చితంగా గెలవాలి, నిలవాలి. అందుకే, గెలుపు గుర్రాలకే టికెట్లు ఇవ్వాలనుకుంటోంది బీఆర్ఎస్ అధిష్టానం. ఇందుకోసం కొత్తవాళ్లకి టికెట్లు ఇచ్చే ఆలోచన చేస్తున్నట్టు తెలుస్తోంది. లేదా.. సీనియర్లకు లోక్‌సభ బాధ్యతలు అప్పగిస్తే ఎలా ఉంటుందన్న దానిపైనా ఆలోచిస్తోంది. తుంటి ఆపరేషన్ తరువాత కేసీఆర్ కూడా లైన్‌లోకి వచ్చేశారు. నల్లగొండ సభ సూపర్ సక్సెస్ అయిందనే ఉత్సాహంతో ఉంది ఆ పార్టీ. ఓవైపు కేటీఆర్, హరీష్‌రావు నియోజకవర్గాలను చుట్టేస్తున్న వేళ, అసెంబ్లీలో ఈ ఇద్దరూ ప్రభుత్వానికి ధీటుగా సమాధానాలు చెబుతున్న వేళ.. కేసీఆర్ కూడా ఎంట్రీ ఇచ్చారు. ముఖ్యంగా లోక్‌సభ ఎన్నికల నేపథ్యంలో తెలంగాణ సెంటిమెంట్‌ను రగిల్చే వ్యూహాన్ని అనుసరిస్తున్నారని రాజకీయ విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు. ఇందులో భాగంగానే తెలంగాణ బాపు అంటూ కేసీఆర్‌ను ఫోకస్ చేస్తున్నారంటూ ఓ ఉదాహరణ చూపిస్తున్నారు. మొన్న కేసీఆర్ పుట్టినరోజు సందర్భంగా తెలంగాణ బాపు అనే స్లోగన్ ఒకటి హైలెట్ అయింది. ఈ ఐదేళ్ల పాటు పార్టీని కాపాడుకోవాలంటే మెజారిటీ లోక్‌సభ సీట్లలో గెలవడం బీఆర్ఎస్‌కు చాలా ముఖ్యం. రేపు జాతీయ పార్టీ ప్రయత్నాలను మరింత ముందుకు తీసుకెళ్లాలన్నా.. అంతా నెంబర్ గేమ్‌లోనే ఉంటుంది. అందుకే, లోక్‌సభ ఎన్నికల్లో వీలైనన్ని ఎక్కువ సీట్లు గెలవాలనే టార్గెట్ పెట్టుకున్నారు కేసీఆర్. మొన్నటి ఎన్నికల్లో మొత్తం 7 పార్లమెంట్ సెగ్మెంట్లలోని అసెంబ్లీ నియోజకవర్గాల్లో బీఆర్ఎస్‌కు ఆధిక్యత కనిపించింది. అంటే, ఆ ఏడు పార్లమెంట్ స్థానాలపై గట్టిగా ఫోకస్ పెడితే కచ్చితంగా గెలవొచ్చనే భావనలో ఉందీ పార్టీ. అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీ, బీఆర్ఎస్ ఒకటేనన్న నినాదం ఈ రెండు పార్టీలను బాగా దెబ్బతీసింది. ఇప్పుడు ఏకంగా పొత్తు వరకు టాపిక్ వెళ్లిపోయింది. బీఆర్ఎస్‌తో పొత్తు ఉండదని బీజేపీ చాలా బలంగా చెబుతోంది. కిషన్‌రెడ్డి, కె.లక్ష్మణ్, కొండా విశ్వేశ్వర్‌రెడ్డి, ఈటల రాజేందర్.. వీళ్లంతా పొత్తు ఉండబోదని క్లారిటీ ఇస్తున్నారు. కానీ ఆకస్మాత్తుగా కేసీఆర్ ఢిల్లీ పర్యటన సమాచారంతో మళ్లీ అనుమానాలు వ్యక్తమవుతున్నాయి.

# పోరుబాటే...

చండీగఢ్ : పంటలకు కనీస మద్దతు ధరలపై కేంద్ర ప్రభుత్వ కొత్త ప్రతిపాదనను రైతులు సోమవారం రాత్రి తిరస్కరించారు. ఎటువంటి స్పష్టత లేని ఈ ప్రతిపాదన, ప్రత్యేకించి ఎంఎస్‌పిపై తాత్కాలిక ఐదేళ్ల భద్రత వంటి ప్రతిపాదనలు తమకు సమ్మతం కాదని రైతుల నేతలు ప్రకటించారు. తమ ప్రయోజనాలకు అనుగుణంగా లేని ఈ ప్రతిపాదనను తోసిపుచ్చుతున్నట్లు తెలిపిన రైతులు తమ ఆందోళన సాగుతుందని, ఈ నెల 21వ తేదీన ఢిల్లీలో ప్రారంభోత్సవం ప్రకటించారు.కేవలం పప్పులు, మొక్కజొన్నలు, పత్తికి ఎంఎస్‌పితో కేంద్రం చేతులు దులిపేసుకుంటే సరిపోదని, తాము మొత్తం 23 రకాల పంటలకు మద్దతు ధరలను కోరుతున్నామని , రైతులతో కాంట్రాక్టు ప్రతిపాదనలు ఎందుకు? అని ప్రశ్నించారు. కేంద్రంతో చర్చల ప్రక్రియతో నేరుగా సంబంధం లేకుండా ఉన్న రైతుల సంఘాల ఏకీకృత సంఘం సం యుక్త్ కిసాన్ మోర్చా (ఎస్‌కెఎం) ప్రతినిధులు సోమవారం సాయంత్రం విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. రైతుల ప్రధాన డిమాండ్ కేవలం పంటలన్నింటికి మద్దతు ధరలు, దీనికి చట్టబద్ధత అని, దీనిని పక్కదోవ పట్టించేందుకే కేంద్రం ఇప్పుడు ఈ కొత్త ప్రతిపాదనలు చేసిందని ఎస్‌కెఎం నేతలు ప్రకటించారు. తాము కేంద్రానికి వ్యతిరేకం కాదని, అయితే తమ డిమాండ్లకు అంగీకారం కీలకం అని తెలిపారు. బుధవారం తమ ఢిల్లీ యాత్ర సాగుతుంది. కేంద్రం చెపుతున్న ఐదు పంటలతో పాటు మొత్తం 23 పంటలకు ఎంఎస్‌పి కల్పించాలని. అయినా 2014 లోక్‌సభ ఎన్నికలకు ముందు బిజెపి మేనిఫెస్టోలో బిజెపి దీనిని తమ గ్యారంటీగా పేర్కొందని నేతలు గుర్తు చేశారు.స్వామినాథన్ కమీషన్ నివేదికలోని కనీస మద్దతు ధర మూలా సి2 ప్లస్ 50 శాతం ఎంఎస్‌పిగా ఉండాలని డిమాండ్ చేశారు. ఇప్పుడున్న %జు%2 ప్లస్ ఎఫ్‌ఎల్ ప్లస్ 50 పద్ధతి కాదని స్పష్టం చేశారు. పంటసాగు పెట్టుబడి వ్యయం ,భూమికౌలు రేటు ఇతరత్రా వస్తువులను తీసుకుని రైతులకు ఆదాయంలో భాగం ఉండాలనేదే కీలక అంశమని రైతులు తెలిపారు. మంత్రి ఇతర మంత్రుల బృందం చర్చలలో చిత్తశుద్ధి లేదని, ఇప్పటికీ వీరికి రైతుల సమస్యల పరిష్కారంపై నిజాయితీగా కన్పించడం లేదని తెలిపారు. ప్రభుత్వం ఇకనైనా తమ డిమాండ్ల తీర్చాల్సి ఉంటుంది. అంతకుముందు పప్పు ధాన్యాలు, మొక్క జొన్న, పత్తి వంటి పంటలను ప్రభుత్వ సంస్థల కనీస మద్దతు ధరకు(ఎంఎస్) కొనుగోలు చేయడంపై ప్రభుత్వం చేసిన ప్రతిపాదనపై రైతులు చర్చిస్తారని రైతు నాయకుడు శర్వన్ సింగ్ పంధేర్ సోమవారం స్పష్టం చేశారు. అయితే పంటలకు కనీస మద్దతు ధరకు సంబంధించిన చట్టబద్ధత కల్పించాలన్న డిమాండుపై వెనక్కు తగ్గేది లేదని ఆయన స్పష్టం చేశారు. కేంద్ర మంత్రుల బృందానికి రైతుల నాయకులకు మధ్య ఆదివారం చర్చలు జరిగిన నేపథ్యంలో పంధేర్ ఈ వ్యాఖ్యలు చేయడం ప్రాధాన్యతను సంతరించుకుంది. తమ డిమాడ్ సాధన కోసం ఛలో ఢిల్లీ యాత్రను చేపట్టిన వేలాది మంది రైతులు పంజాబ్-హర్యానా సరిహద్దుల వద్ద మకాం వేసి ఉన్నారు. శంభూ సరిహద్దు వద్ద సోమవారం విలేకరులతో మాట్లాడిన పంధేర్ కేంద్రం చేసిన ప్రతిపాదనలపై రైతులు చర్చిస్తారని తెలిపారు. పంటలకు చట్టబద్ధంగా భరోసా కల్పించే కనీస మద్దతు ధర డిమాండు నుంచి రైతులు వెనక్కు తగ్గేది లేదని ఆయన స్పష్టం చేశారు. గుండెపోటుతో ఒక రైతు మరణించిన ఖనోరి సరిహద్దు పాయింట్ వద్ద రైతులు వెళుతున్నారని ఆయన చెప్పారు. ఖనోరి సరిహద్దుల వద్ద నిరసన తెలుపుతున్న రైతులలో ఒకరైన 72 ఏళ్ల వృద్ధుడొకరు ఆదివారం గుండెపోటుతో మరనించారు. కొద్ది రోజుల ముందు శంభూ సరిహద్దు పాయింట్ వద్ద 63



ఏళ్ల రైతు గుండెపోటుతో మరణించారు. కాగా..ఆదివారం కేంద్ర ప్రభుత్వం వాణిజ్య, పరిశ్రమల శాఖ మంత్రి పియూష్ గోయల్, వ్యవసాయ, రైతు సంక్షేమ శాఖ మంత్రి అర్జున్ ముండా, హెూం శాఖ సహాయ మంత్రి నిత్యానంద్ రాయ్ చండీగఢ్‌లో రైతు నాయకులతో నాలుగో విడత చర్చలు జరిగాయి.ఎంఎస్‌పికి చట్టబద్ధతతోపాటు స్వామినాథన్ కమిషన్ సిఫార్సుల అమలు, రైతులకు, రైతు కూలీలకు పెన్షన్, రైతు రుణాల మాఫీ, విద్యుత్ ఛార్జీలను పెంచకూడదు. రైతులపై నమోదు చేసిన పోలీసు కేసుల ఉపసంహరణ, 2021 లంపూర్ ఖేరీ హింసాకాండ బాధితులకు న్యాయం చేయడం, 2013 నాటి భూ సేకరణ చట్టం పునరుద్ధరణ, 2020-21రైతు ఆందోళనలో మరణించిన రైతుల కుటుంబాలకు నష్టపరిహారం చెల్లించాలని రైతులు డిమాండ్ చేస్తున్నారు. రైతులతో సమావేశం అనంతరం కేంద్ర మంత్రి గోయల్ విలేకరులతో జాతీయ సహకార వినియోగదారుల సమాఖ్య(ఎన్‌సిఎఫ్), జావియ వ్యవసాయ సహకార మార్కెటింగ్ సమాఖ్య(నాఫెడ్) సహకార సొసైటీలు కందిపప్పు, మినపప్పు, పెసరపప్పు లేదా జొన్నలు వంటి పంటలను వచ్చే ఐదేళ్ల వరకు ఎంఎస్‌పికి కొనుగోలు చేసేందుకు రైతుల ఒప్పందం కుదుర్చుకుంటామని తెలిపారు. కొనుగోలు పరిమాణంపై ఎటువంటి పరిమితి ఉండబోదని, ఒక పోర్టల్‌ను రూపొందించడం జరుగుతుందని ఆయన చెప్పారు. అంతేగాక రైతులతో ఒప్పందం కుదుర్చుకున్న తర్వాత వారి పంటి పంటను భారత పత్తి కార్పొరేషన్(సిసిఐ) ఎంఎస్‌పిపై వచ్చే ఐదేళ్ల వరకు కొనుగోలు చేసినట్లు ఆయన తెలిపారు.ఈ ప్రతిపాదనపై రైతులతో సోమ, మంగళవారాలలో చర్చించిన తర్వాత భవిష్యత్ కార్యాచరణపై ఒక నిర్ణయం తీసుకుంటామని రైతు అనంతరం విలేకరులతో మాట్లాడారు. తమ ఇతర డిమాండ్లను కూడా ప్రభుత్వం పరిష్కరిస్తోందన్న ఆశాభావాన్ని పంధేర్ వ్యక్తం చేశారు. ప్రస్తుత రైతుల ఛలో డిమాండ్ ఢిల్లీ మాత్రను తాత్కాలికంగా నిలిపివేశామని, అన్ని పరిష్కరిస్తున్న పక్షంలో ఫిబ్రవరి 21న)బుధవారం) ఉదయం 11 గంటలకు ఛలీ ఢిల్లీని పునరుద్ధర యాత్ర చేస్తామని ఆయన చెప్పారు. అయితే రైతుల ఇతర డిమాండ్లపై గోయల్ సూచనలూ ఇవి విధానపరంగా తీసుకోవలసిన నిర్ణయాలని చెప్పారు. లోతుగా చర్చించకుండా వీటికి పరిష్కారం కనుగొనలేదు. ఎన్నికల తర్వాత డిమాండ్లపై చర్చలు కొనసాగుతాయని గోయల్ అన్నారు. పంటలకు ఎంఎస్‌పిపై చట్టబద్ధత అనివార్యమని చర్చలలో పాల్గొన్న పంజాబ్ ముఖ్యమంత్రి భగవంత్ మాన్. మంగళవారం పంజాబ్ నుంచి బయల్దేరిన రైతుల ఛలో ఢిల్లీ యాత్రను పంజాబ్, హర్యానా మధ్య సరిహద్దుల్లోని శంభూ, ఖనోరి పాయింట్ల వద్ద భద్రతా సిబ్బంది అడ్డుకున్నారు.

# బెంగాల్ సహా సుప్రీంకోర్టును కుదిపేస్తున్న సందేశ్ ఖాళీ



న్యూఢిల్లీ,గత వారం రోజులుగా దేశంలో ముఖ్యంగా ఉత్తరాదిన పెను సంచలనంగా మారిన వ్యవహారం సందేష్ ఖాళీ.మన దక్షిణాది రాష్ట్రాల్లో ఈ వ్యవహారం పెద్దగా సంచలనం కాలేదు కానీ.. ఉత్తరాది సహా ఢిల్లీ వర్గాలు, సుప్రీంకోర్టు తీవ్ర సంచలనంగా మారింది. ముఖ్యంగా పశ్చిమ బెంగాల్ అధికార పార్టీ తృణమూల్ కాంగ్రెస్ వర్సెస్, బీజేపీల మధ్య నిప్పులు రాజేసింది. అంతేకాదు.. ఒకవైపు మహిళా కమిషన్ ఛైర్ పర్సన్ సందర్శన... మరోవైపు.. పార్లమెంటు ఎథిక్స్ కమిటీ క్షేత్ర స్థాయి పర్యటన చేస్తోంది . సందేశ్ ఖాళీ.. ఇది పశ్చిమ బెంగాల్‌లోని 24 ఉత్తరపరగణాల జిల్లాలో ఉన్న ఓ మారు మూల ప్రాంతం. ఇక్కడ పెను వివాదం రాజుకుంది. అధికార పార్టీ తృణమూల్‌కు చెందిన కీలక నేత షాజహాన్ షేక్ అనుచరులు ఈ వ్యవహారం... గత వారం వెలుగు చూసింది. ఈ విషయం రాష్ట్రంలో ప్రచారంలోకి రావడంతో ప్రతిపక్ష బీజేపీ దీనిని సీరియస్‌గా తీసుకుంది. వెంటనే రాష్ట్ర బీజేపీ నాయకుడు, పార్లమెంటు సభ్యుడు సుకాంత మజుందార్.. ఘటనా నిల్వ వెళ్లే ప్రయత్నం చేశారు. ఈ క్రమంలో ఇటు తృణమూల్ కార్యకర్తలు, నాయకులు, అటు బీజేపీనేతలకు మధ్య తీవ్ర దుమారం రేగింది. వీరిని అదుపు చేసే క్రమంలో పోలీసులు లాఠీ చార్జీలు కూడా చేశారు. దీంతో ఎంపీ మజుందార్ తీవ్రంగా గాయపడ్డారు. ఇది మరో వివాదానికి దారి తీసింది. తనను పోలీసులు కొట్టారంటూ.. ఎంపీ పార్లమెంటు స్పీకర్‌కు ఫిర్యాదు చేశారు. ఇక, బాధితుల'మ'ని చెబుతున్న మహిళలు.. మీడియా ముందుకు రావటం, వారికి బీజేపీ మద్ద తు పలకతో వివాదం రాజుకుంది. మహిళా కమిషన్ కూడా తీవ్రంగా స్పందించారు.. ఏకంగా ఇద్దరు సభ్యులతో కూడిన కమిటీని సందేశం ఖలీ గ్రామానికి పంపించింది. అయితే.. వారిని కూడా తృణమూల్ కార్యకర్తలు అడ్డుకున్నారు. ఇలా.. ఒక'దాని తర్వాత ఒక'టి పరిస్థితులు ఏర్పాడడంతో సీఎం మ'మ'తా బెనర్జీ సూచన.. ఇది ఉద్దేశపూర్వకంగా పూర్వ ఎన్నికలకు ముందు బీజేపీ ఆడుతోంది. మరోవైపుబాధిత మహిళలను బయటకు తీసుకువచ్చిన మహిళా కమిషన్.. వారితో కేసులు పెట్టింది. దీనితో 18 మంది అధికార పార్టీ కార్య కర్తలపై రేప్, హత్యాయత్నం కింద పోలీసులు కేసులు పెట్టారు. ఇక, రాష్ట్రానికి పార్లమెంటు ఎథిక్స్ కమిటీ రావడం ఏంటని ప్రశ్నిస్తూ.. తృణమూల్ కాంగ్రెస్ సుప్రీంకు ఎక్కింది. దీనిని విచారించిన కోర్టు ఎథిక్స్ కమిటీ పర్యటనపై స్టే విధించింది. ప్రస్తుతం ఈ వ్యవహారం మరింత ముదురుతూనే ఉంది. సందేశ్ ఖాళీలో ప్రస్తుతం అప్రకటిత కర్ఫ్యూను అమలు చేస్తున్నారు.

# పొత్తు ఎవరడిగారు..?

హైదరాబాద్ : బిజెపితో పొత్తు పెట్టుకుంటామని ఎవరు చెప్పారు, తమది సెక్యులర్ పార్టీ.. తమ నాయకుడు కెసిఆర్ సెక్యులర్ నాయకుడు అని మాజీ ఎంఎల్‌ఎ బాల్క సుమన్ అన్నారు. తెలంగాణ భవన్‌లో సోమవారం ఆయన మీడియాతో మాట్లాడా రు. గడిచిన 15వ తేదీన నలుగురు గురుకుల విద్యార్థినిలు ఆత్మహత్యలు చేసుకున్నారని, ప్రభుత్వం ఇప్పటివరకు స్పందించలేదని, అక్కడ ప్రజా సంఘాలు ధర్నాలు చేస్తు న్న మంత్రులు,ఎంఎల్‌ఎలు పట్టించుకోవడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. యూట్యూబ్ ఛానెల్‌లు,మేధావులకు ఈ విద్యార్థినీల ఆత్మహత్యలు కనిపించడం లేదా? అని ప్రశ్నించారు. మేధావులు స్పందించాలి, తెలంగాణ ప్రజల ఆలోచన చేయాలన్నారు. సిఎం రేవంత్‌రెడ్డి ఇలాంటి ఘటనలు చోటుచేసుకుంటే, రాష్ట్రంలో సమస్యలు లేనట్టు ఢిల్లీకి చెక్కర్లు కొడుతున్నారు. ప్రత్యేక విమానాల్లో ఢిల్లీకి పోతూ కాంగ్రెస్ హైకమాండ్‌కు డబ్బు సంచులు మోస్తున్నారంటూ.స్టాఫ్ నర్సు పోస్టులు తామే ఇచ్చామని, ,గురుకుల పోస్టులు తామే ఇచ్చామని, ఇవన్నీ ఆయన ఖాతాలో వేసుకుంటున్నాడని.ఎన్నికల షెడ్యూల్ ఎంత తొందరగా వస్తే అంత మేలు అన్నట్లు సిఎం రేవంత్ చూస్తున్న, రోజు వచ్చేటప్పటికి పెద్దమ్మ తల్లికి ఎన్నికల షెడ్యూల్ తొందరగా రావాలని మొక్కుతున్నందున హామీలు ఎగ్గొట్టామని సిఎం రేవంత్ రెడ్డి చూస్తున్నారని చెప్పారు. . ఒక్క మేడి గడ్డ డ్యామ్ ను బూచిగా చూపెట్టి పదే పదే తప్పుడు ఆరోపణలు చేస్తున్నారు. ఒక్క 3 ఫిల్లర్లు కుంగాయి, అయితే వాటిని పునరుద్ధరణ పనులు చేయకుండా నాటి తమ ప్రభుత్వం పై బురద జల్లే ప్రయత్నం చేసింది. మేడి గడ్డ డ్యామ్‌పై మీకు అనుమానం వస్తుంది, ఎందుకంటే వాళ్ళు కుంగిన ఫిల్ల దగ్గరకు మళ్ళీ నీళ్లు వదులుతున్నారు. డ్యామ్ సేఫ్టీ వాళ్ళు వస్తున్నారు, అయితే మళ్ళీ కుంగిన ఫిల్లర్ల దగ్గరకు నీళ్లు మళ్లించి డ్యామ్ బాగాలేదు అనిచెప్పే ప్రయత్నం గురించి, దీని వెనుక కుట్రలు జరుగుతున్నట్లు అనుమానం వస్తోందని. రాజకీయ పరంగా కోపం ఉంటే తమపై రాజకీయంగా తీర్చుకోండి, కానీ రైతుల పై మీ కోపం చూపించకండి, ఇప్పటికే అనేక ఎకరాలకు సాగు నీరు అందక పంటలు ఎండిపోతున్నాయని, వాళ్లకు నీళ్లు ఇవ్వండన్నారు.తమ ప్రాంతంలో 15 లక్షల ఎకరాలకు నీళ్లు ఇచ్చే కాళేశ్వరం ప్రాజెక్టు ఎదో వృథా అని చూపించే ప్రయత్నం ఈ ప్రభుత్వం చూస్తోందని. సిఎం రేవంత్ రెడ్డిని తాను సూటిగా అడుగుతున్నానని మీరు ఇచ్చిన 6 గ్యారెంటీలతోపాటు 420 హామీలను వెంటనే అమలు చేయమని, పార్లమెంట్ ఎన్నికల ముందే అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఎందుకు ఎన్నికల కోడ్ పేరు తో మీరు ఇచ్చిన హామీలు అమలు చేయలేము అని చెప్పే ప్రయత్నం చేస్తోందని. 'పదే పదే బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు కిషన్ రెడ్డి ఇతర నాయకులు బిఆర్‌ఎస్‌తో పొత్తు పెట్టుకునే ప్రసక్తే లేదని, అస్సలు బిజెపితో పొత్తు పెట్టుకుంటామని ఎవరు చెప్పారు.




మాది సెక్యులర్ పార్టీ.మా కేసీఆర్ సెక్యులర్ నాయకుడు. అస్సలు కిషన్ రెడ్డితో ఎవరు అన్నారు మేము అన్నమా. ఎందుకు బిజెపి ఎగిరెగిరి పడుతున్నార'ని బాల్క సుమన్ నాయకులు అన్నారు. రాష్ట్రంలో అనేక హామీలు ఇచ్చి ఒక్క హామీ మాత్రమే అమలు చేశారు, ఆ మహిళకు ఉచిత బస్సు ప్రయాణమని చాలా గ్రామాలకు బస్ సౌకర్యాలు లేవన్నారు. ఇప్పటివరకు ఒక్క నోటిఫికేషన్ ఇవ్వలేదని, కానీ తాము ఇచ్చిన నోటిఫికేషన్లకు నియామక పత్రాలు ఇస్తున్నారని ధ్వజమెత్తారు.

# ఖమ్మం మార్కెట్‌కు పోటెత్తిన మిర్చి



ఖమ్మం : ఖమ్మం వ్యవసాయ మార్కెట్‌కు మిర్చి పోటెత్తింది .వరుసుగా మూడు రోజులపాటు సెలవు రావడం వల్ల సోమవారం నాడు దాదాపు లక్ష వరకు మిర్చి బస్తాలు వచ్చాయి. శుక్రవారం సార్వత్రిక సమ్మె, శని, ఆదివారాలు సెలవు దినాలు కావడం వల్ల సోమవారం మార్కెట్‌కు భారీగా మిర్చి చేరింది. దీనికి తోడు బుధవారం నుంచి మేడారం జాతర ప్రారంభం కానున్నందున రైతులంతా మిర్చిని విక్రయించాలనే ఉద్దేశ్యంతో ఒకేసారి మార్కెట్‌కు తరలివచ్చారు. ఉమ్మడి ఖమ్మం జిల్లా రైతులతోపాటు పొరుగు జిల్లాలు, ఏపీ నుంచి దాదాపు లక్ష బస్తాలను విక్రయానికి తరలించడంతో యార్డు పూర్తిగా నిండిపోయింది. యార్డ్ లో ఎక్కడ చూసినా మిర్చి బస్తాలు నిండిపోవడంతో మార్కెట్ మెయిన్ గేట్, రెండో గేట్ ముందు బయట దాదాపు 2 వేల వస్తాలను నిల్వ చేశారు. తెల్లవారే సరికి మార్కెట్ పరిసర ప్రాంతంలో ఎక్కడ చూసినా మిర్చి బస్తాల వాహనాలు దర్శనమిచ్చాయి.జాతీయ మార్కెట్లో మంచి ధర పలుకుతుండడంతో స్థానిక వ్యాపారులు పోటీపడి పంట కొనుగోలు చేశారు. జెండా పాటలో మిర్చి పంట గరిష్ఠ ధర క్వింటాల్‌కు రూ. 20, 850 పలికింది. మధ్య రకం క్వింటాల్ రూ.19 వేలు, కనిష్ఠ ధర రూ.16 వేలు పలికింది. తాలు రకం పంటకు క్వింటాల్ రూ.12 వేల గరిష్ఠ ధరతో వ్యాపారులు పంటను కొనుగోలు చేశారు. భారీగా మిర్చి రావడంతో మంగళవారం నాడు మిర్చి కొనుగోళ్లను నిలుపుదల చేశారు. ఈ సీజన్‌లో ఇంతపెద్ద మొత్తంలో మిర్చి తరలిరావడం ఇదే తొలిసారి. సోమవారం రాత్రి 69 బస్తాలను తూకం వేయగా 40 శాతం తొలకాలు పూర్తి అయ్యాయని మార్కెట్ సెక్రటరీ ప్రవీణ్ కుమార్ రెడ్డి తెలిపారు. పూర్తి స్థాయిలో కాంటా, తొలకాలు పూర్తికానుందున మంగళవారం కొనుగోళ్లను నిలిపివేశామని, రైతులు సరుకుతో వచ్చిన సరుకును తీసుకుంటాం కానీ కొనుగోళ్లు బుధవారం జారీ చేశారు.

## మంత్రి సురేఖకు డెంగ్యూ..

## ఇటినుంచే విధుల నిర్వహణ

హైదరాబాద్, తెలంగాణ అటవీ, దేవాదాయ ధర్మాదాయ, పర్యావరణ మంత్రి కొండా సురేఖ అస్వస్థతకు గురయ్యారు. గత ఐదు రోజులుగా ఆమె జ్వరంతో బాధ పడుతున్నారు. జ్వరం తగ్గక పోవడంతో వైద్య పరీక్షలు నిర్వహించడంతో డెంగీ పాజిటివ్ గా నిర్దారణ అయింది. డెంగీ జ్వరంతో బాధపడుతున్న కొండా సురేఖ.. తన మంత్రిత్వ శాఖల కార్యక్రమాలను హైదరాబాద్ లోని తన నివాసం నుంచే పర్యవేక్షిస్తున్నారు. రోవైపు ప్రతిష్టాత్మక మేడారం జాతర ప్రారంభం కానుండటంతో ఆ పనులపై ఫోకస్ చేస్తున్నారు. మంత్రి కొండా సురేఖ జ్వరంతో బాధ పడుతూనే మేడారం జాతర పనుల పురోగతిని, ఏర్పాట్ల వివరాలను అధికారులను అడిగి తెలుసుకుంటున్నారు. జాతర ఏర్పాట్లు, భక్తులకు సౌకర్యాలపై అధికారులకు అవసరమైన సలహాలు ఇస్తున్నారు. మరో రెండు, మూడు రోజుల్లో ఆమె పూర్తిగా కోలుకుంటారని వైద్యులు తెలిపారు.

Printed, Published and Owned by UPPUGALLA SANTHOSH KUMAR H.NO. 10-19/286/1, RAVINDRA NAGAR COLONY, NAGARAM VILLAGE, KEESERA MANDAL, DIST.RANGA REDDY, PIN -500083, TELANGANA, Printed at SRI SAI GRAPHICS 9-52/3, ROAD NO.8, S.V.NAGAR, NAGARAM KEESARA, DIST. RANGA REDDY, PIN -500083, TELANGANA . RNI No : TELTEL/2015/66279 Editor : UPPUGALLA SANTHOSH KUMAR Cell : +918247019090. Email : agranetha@gmail.com